“విద్యా విహీనాం-ద్విపాదపశుః” “చదువు లేని వాడు చాకిరేవుబండ.”, “విద్దెలేనివాడు ఎద్దు, మొద్దు” ఇలాంటి కొద్దిపాటి సుద్దులతో ఈ మొద్దు మనుషులకు ఎన్నెన్నో హెచ్చరికలు చేశారు మన పెద్దలు. దీనితో పాటు విద్యయొక్క ప్రాముఖ్యాన్ని, అవసరాన్ని గురించికూడా వివరించారు. విజ్ఞానవంతుడైన మనిషి తనను తాను సంస్కరించుకోవడమేకాకుండా లోకాన్ని సంస్కరిస్తాడు. విజ్ఞానానికి హద్దులు లేవు. మానవ మేధకు పరిమితి లేదు. అందుకే అటు కేంద్ర ప్రభుత్వము, ఇటు రాష్ట్రప్రభుత్వాలు కూడా “అందరికీ విద్య” అనే ఉద్యమాన్ని చేపట్టి కట్టుదిట్టంగా అమలుపరచాలని నిర్ణయించాయి. మంచిదే! ఐతే ఈ“విద్య” అనేది వివిధ రూపాలలో ఉంది. అందుకే విద్యార్జన, విద్యాబోధన కూడా అంత సులభసాధ్యం కాదని అందరూ గుర్తించాలి. పోతే ఇన్ని విద్యలలో ఏది మేలు? ఏది కీడు? అందులో, ఏది కుటుంబ సాంఘిక, జాతీయ, అంతర్జాతీయ సంక్షేమానికి అవశ్యం? అని ప్రశ్నించుకుంటే ఈ మానవ సంఘ సంక్షేమం కోసం, వారి సుఖశాంతుల కోసం, సమతామమతల తోడి సామరస్య ధోరణి, ప్రేమ, స్వార్థరహితం-విశ్వమానవ శ్రేయస్సుకు ఎంతో అవసరం. మానవ జీవితానికి “మంచి” కావాలని ప్రతి మతము, సమస్త ధర్మాలు అనాదిగా చెప్తూనే ఉన్నయ్. అంతేకాదు దాదాపు ఇదే అర్థంతో, ఎప్పటి నుండో ప్రతిచోట, ప్రతీవేళ వినిపించేది, అనిపించేది ఒక్కటే ప్రపంచంలో దైవభీతి, పాపభీతి” నశించడం వల్లనే ఇన్ని అనర్థాలు జరుగుతున్నాయని, నిజమే! ఈ అభియోగాన్ని యుగయుగాలుగా ఎవరూ కాదనలేదు. కానీ ఇది మంచి, ఇది చెడు, ఇది అది, అది ఇది అంటూ ఎందరో వ్యక్తులు, ప్రవక్తలు బోధించారు. అంతేకాదు అదే విషయాన్ని గ్రంథస్తం కూడా చేసారు, ఈనాటి వారు కంఠస్తంచేసారు. ఇదంతా సామాన్యమైందే! ఇంతకూ విశ్వశాంతి, సంక్షేమాల కోసం ఇప్పుడైనా ఏమి చేస్తే, బాగుంటుంది? దీనికి సమాధానంగా అందరూ (అన్నిమతాలవారు ) “ఆ దేవుడే చూస్తాడు, మనమంతా నిమిత్త మాత్రులం” అంటుంటారు. అందుకే ఈ “దేవుడు” అనే దివ్యశక్తిని గురించి కొంచెం తెల్సుకుందాం. ఎందుకంటే ఆ “దేవుడి” నే కొందరు అవునన్నారు, కొందరు కాదన్నారు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ‘తత్త్వవేత్త’ కీ॥శే॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పండితుడు దేవుడిని గురించి ఇలా నిర్వచించారు. "What is God?-God is love, wisdom and Good-ness" అంటూ. ఈ లక్షణాలున్న మానవుడే, దేవుడని కూడా చెప్పారు. కాబట్టి “ప్రేమ, జ్ఞానము, మంచితనము” అనే ఈ “త్రివిధ” దైవ స్వరూపాన్ని గురించి తెలియని “చదువరులు’ ’ లేరు - చెప్పని చదువూలేదు. ఆలోచించి చూస్తే ఈ చదువరులు అనే వాళ్ళు రెండు రకాలుగా మనకు గోచరిస్తారు. మొదటిరకం ఎఱుకగల చదువరులు, రెండవరకం ఎఱుకలేని చదువరులు. పూర్వీకులు ఈ ఎఱుకను గురించి వివరిస్తూ “ఎఱుక పెటికెడు ధనం” అన్నారు. కాబట్టి ఎలాంటి ఎఱుక (విద్య) ఉంటే ఈ సంఘాన శాంతి, కాంతులు వెలిగి, వైషమ్యాలు తొలిగి, సామరస్యం కలుగుతుంది? అనే దానికి పైన “సర్వేపల్లి” వారు చెప్పిన “ప్రేమ, జ్ఞానము,మంచితనమును’ ’అనే ఈ త్రివిధశక్తులను సంరక్షించి, సాంఘిక సంక్షేమాన్ని వెలయించే మార్గాన్ని (way) చూపించగలిగే సద్విద్యనార్జించే, బోధించే ప్రక్రియల కోసం ప్రతి ఒక్కరూ పరిశ్రమించాలి, పరిక్రమించాలి. ఈ మహోద్యమంలో మన భారతజాతి

యొక్క ఆధ్యాత్మిక సహజ చింతనా భాగ్యమైన "దైవచింతన"కు అంకితమై సర్వశ్రేయోరాజ్యం కోసం నిరంతరం కృషి సల్పాలి.

ఇక ఈ తెలుగు విభాగానికి వస్తే ముందుగా తమ పూర్తి సహకారాన్ని అందించిన తెలుగుశాఖాధిపతి డా॥ గుమ్మా సాంబశివరావు గారికి నా కృతజ్ఞతలు. తమరచనలద్వారా ఈ విభాగానికి, వన్నెతెచ్చిన విద్యార్థుల ప్రతిభ అమోఘం. వారందించిన కవితలు, వ్యాసాలు, తదితరాంశాలన్నీ సమాజంపట్ల వారికున్న బాధ్యతను, తోటి వారిపట్ల వారికున్న ప్రేమాభిమానాన్ని, పదునైన వారి ఆలోచనాసరళిని ప్రస్ఫుటం చేస్తున్నాయ్. తెలుగు విభాగంలో భాగస్వాములైన యువరచయితలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. సదావారి అభివృద్ధిని కాంక్షిస్తూ . . . .

**"సర్వేజనాః సుఖినోభవంతు"**

సంపాదకుడు

---

# ఆశ - అంతం

కోకిలలా పాడాలని అనుకున్నాను. కాని,
నా గొంతులో కోయిల ఆత్మాహుతి చేసుకుంది.

నా హృదయ వీణలో, మధురిమలు పలికిద్దామని
ఆరాటపడ్డాను, కాని
దాని తంత్రులు ఏనాడో మూగబోయాయి.

నా నయనాలను ప్రకాశింప చేయాలని అనుకున్నాను.
అందుకేనేమో: అవి కాంతి విహీనమయ్యాయి.

మయూరిలా నర్తించాలని ఉబలాట పడ్డాను.
విధి విపరీతమై బాధల శిలువలు భుజాన పడ్డాయి.

నీ అధరాల మీద దరహాస సుమాలు కురిపించాలనుకున్నాను.
కాని అవి మౌనం వహించాయి.

నా బ్రతుకు పుస్తకంలో ప్రేమ బంధాన్ని, అనురాగ స్నేహాన్ని
రచించాలని అనుకున్నాను కాని
దాని పేజీలన్నీ గాయాల గేయాలలో నిండిపోయాయి.

మానవునిది ఒడిదుడుకుల బ్రతుకని తెలుసుకోలేక
ఎప్పుడూ సుఖంగా ఉండాలని అనుకున్నాను.
అందుకేనేమో, నా జీవితంలో కారు చీకట్లు కమ్ముకున్నాయి.
మేఘంలా తేలిపోవాలని ఆశించాను కాని .......
ఇలా (ఈ విధంగా) మంచులా కరిగిపోతానని నే ఊహించలేదు.......

డి. రవికుమార్, DET -2

కథానిక

# " శ్రావణి "

రాఘవయ్య మరియు పార్వతి దంపతులకు ఎంతో కాలానికి ఒక ఆడపిల్ల జన్మించింది. అమ్మాయి శ్రావణి మాసంలో జన్మించుట వల్ల శ్రావణి అని పేరు పెట్టారు. చిన్నప్పటినుంచి శ్రావణిని అల్లారు ముద్దుగా పెంచారు. ఏనాడు ఏది కాదనక అడిగిన ప్రతీది సమకూర్చారు. ఈ విధంగా శ్రావణి పెరిగి పెద్దది అయినది. చూస్తుండగానే శ్రావణి డిగ్రీలో ప్రవేశించింది.

శ్రావణి మితభాషి. ఎవరితోను ఎక్కువగా మాట్లాడదు. తాను తెలియక తప్పు చేసినా వెంటనే దానికిగాను క్షమాపణ అడిగే గుణం కలది. ఎవరికి తలవంచక స్వతంత్రంగ బ్రతకాలి అనుకొనె ధైర్యవంతురాలు. పేదల పట్ల అనాథల పట్ల దయార్ధ్ర హృదయంతో ఉండేది. ఇతరుల కష్టాలను సైతం తన కష్టాలుగా భావించి వారికి సహాయం చేసే కరుణామూర్తి శ్రావణి. అయితే శ్రావణి గత కొన్ని రోజుల నుండి కాలేజి నుంచి ఆలస్యంగ రావటం ప్రారంభించింది. ఈ ఆలస్యానికి కారణం ఏమిటని తల్లిదండ్రులు అడుగగా మౌనమే సమాధానం అయ్యింది. దీనితో రాఘవయ్యకు అనుమానం మొదలైంది. అల్లారు ముద్దుగా పెంచుకున్న నా చిట్టి తల్లి ఎందుకు ఈవిధంగా చేస్తోంది అని మనస్సులో ఉన్న బాధతో రోజురోజుకి క్రుంగి కృషించి పోసాగాడు. ఈవిధంగా తన మనస్సులో ఉన్న అనుమానం రోజు రోజుకి పెరిగి మహా వృక్షంగా తయారైంది. రాఘవయ్య మనసులో పలు ఆలోచనలు బయలుదేరాయి. శ్రావణి ఎందుకు ఆలస్యంగ వస్తోంది? ఏమిటి ఈ ఆలస్యానికి కారణం ? ఏమైన...... పెడద్రోవ పట్టిందా! అసలే ఒక్కగానొక్క కూతురు. అంతేగాక పరువుగల కుటుంబం. రేపు ఈ విషయం నలుగురికి తెలిస్తే వారికి నేను ఏమని సమాధానం చెప్పాలి. ఇదేగాని నిజమైతే ఇంక ఎందుకు నాకు ప్రాణం. నలుగురు నాలుగు రకాలుగ అనుకోక ముందే దేవుడా! నీవు నన్ను నీ దగ్గరకు చేర్చుకో అని రాఘవయ్య కన్నీరు కార్చాడు. అయినా నిజానిజాలు తెలుసుకోకుండ తొందర పడటం ఎందుకు అని రాఘవయ్య మౌనం వహించాడు.

ఒకరోజు రాఘవయ్య ఆఫీసు నుండి ఇంటికి వెళ్తుంటే అకస్మాత్తుగా తన స్నేహితునికి ప్రమాదం జరగగ రాఘవయ్య వెంటనే ప్రక్కనున్న ఒక ఆసుపత్రిలో చేర్పించాడు. అందరు ఎవరి పనిలో వారు ఉండగ, ఒక నర్సు మాత్రం ఏ మాత్రం అలసట లేకుండా తన స్నేహితునికి మరియు అచ్చట ఉన్న ఇతర రోగులకు ప్రేమతో మరియు నవ్వుతూ ఎంతో ఉత్సాహంగ సపర్యలు చేస్తోంది. ఇదంతా దూరం నుంచి గమనిస్తున్న రాఘవయ్య ప్రక్క నున్న ఒక అతన్ని ఆమె గురించి అడుగ్గా అతను ఆమె, నెల రోజుల నుంచి ఇక్కడ పని చేస్తున్నది అని ఎంతటి జబ్బు గల రోగినైన తన యొక్క మాటలతో మరియు తన యొక్క సేవతో ఆ జబ్బును పోగొట్టగల మహానుభావురాలు అని అంతేకాక పేదరోగులకు మందులకు గాను తన జీతంలో కొంత ఇచ్చి ఆదుకొంటుంది అని చెప్పగా రాఘవయ్య వెంటనే లేచి ఆమె వద్దకు వెళ్ళాడు. ఆశ్చర్యం ఆమె ఎవరో కాదు తన కూతురు శ్రావణి. శ్రావణి, తండ్రిని చూచి వెంటనే లేచి నాన్నగారు నన్ను క్షమించండి మీకు తెలియకుండా నా కాళ్ళ మీద నేను నిలబడటానికి కాలేజి ఫీజు, **Exam** ఫీజు నా జీతం డబ్బుతో కట్టటానికి నేను ఈ పార్టు టైమ్ జాబ్‌చేస్తున్నాను. నన్ను క్షమించండి నాన్నగారు అని పలుకగా, రాఘవయ్య శ్రావణి చేతులు పట్టుకొని నీవె నన్ను క్షమించు అమ్మ లేని పోని అనుమానాలు పెంచుకున్నాను అని రాఘవయ్య సంతోషంతో తన కూతుర్ని అక్కున చేర్చుకున్నాడు. ఇది అంత గమనిస్తున్న రాఘవయ్య స్నేహితుడు, శ్రావణిని నీవు ఈతరం వారికి ఆదర్శవంతురాలివి అని ఆమెను అభినందించినాడు.

**కె. రమేష్**, NET - 8




* ఓ వ్యక్తి కృష్ణారావు ఇంటికి వచ్చి " సార్, మేము స్విమ్మింగ్ పూల్ కడుతున్నాం, కాబట్టి దానికి విరాళంగా మీకు తోచిన సాయం చెయ్యండి " అన్నాడు.

అప్పుడు కృష్ణారావు లోపలికి వెళ్ళి కాసేపటి తర్వాత వచ్చి.... "ఇదిగోనయా నీ స్విమ్మింగ్ పూల్‌కి విరాళం " అంటూ ఓ బక్కెట్ నీళ్ళిచ్చాడు.

* 5 ఏళ్ళ ప్రవీణ్ ఏడుస్తూ తల్లి దగ్గరకు వచ్చాడు

**తల్లి :** ఏమైంది కన్నా?

**ప్రవీణ్ :** నాన్నకి కరెంట్ షాక్ కొట్టి బాధపడుతున్నాడు

**తల్లి :** దానికి ఏడుస్తావెందుకు, నవ్వాలి గానీ

**ప్రవీణ్ :** నేను నవ్వినందుకే నాన్న నన్ను కొట్టాడు.

* **కృష్ణ :** రాత్రి మీ ఇంట్లో దొంగలుపడ్డారంటున్నావు, మరి నీకు కరాటేలో Black Belt ఉంది కదా, వాళ్ళని చితకబాదేయకపోయావా.

ఆంజనేయులు : నేను నా గదిలోకి వెళ్ళి కరాటే డ్రస్, బ్లాక్ బెల్ట్ తగిలించుకొచ్చేసరికి పారిపోయారు.

* **శరత్ :** బస్‌లో లేడిస్ సీట్లు ముందువైపెందుకున్నాయి రా?

**ప్రసాద్ :** మనం మాటిమాటికి వెనక్కి తిరిగి చూస్తే మెడనొప్పి వస్తుంది కదా అందుకు.

* **ఆఫీసర్ :** అప్లికేషన్‌లో స్పోర్ట్స్‌మెన్‌కోటాలో నీ పేరు రాశావు, ఏ ఆట వచ్చేంటి?

**సతీష్ :** నేను పేకాట బాగా ఆడతాను సార్.

* **భార్య :** ఏవండీ మీరు పెళ్ళికి ముందు నాపై చూపినంత ఇష్టం ఇప్పుడు లేదేంటండీ?

**రవి :** నాకెప్పుడూ పెళ్ళి కానివారంటేనే ఇష్టం.

* సుబ్బు రైలు దిగి వస్తున్నాడు.

**టిక్కెట్ కలెక్టర్ :** టిక్కట్ ఎక్కడ?

**సుబ్బు :** అదిగో ఆ బుకింగ్ కౌంటర్‌లో అమ్ముతారు తెచ్చుకోండి.

**వి. లీలా అమరేందర్,** NBM : 9

# I. చిలిపి ప్రశ్నలు - కొంటె జవాబులు

1) టి.వి. కామెంట్ ప్లీజ్!

జ) ఈ యుగపు ఏకైక అనారోగ్య కారకం

2) మనం మాట్లాడే ప్రతి మాటకు విలువ పెరిగేదెప్పుడు?

జ) టెలిఫోన్‌లో S.T.D. కాల్‌లో మాట్లాడేటప్పుడు.

3) మండించకుండానే మండేది?

జ) కడుపు

4) బలవంతుడు కాకపోవచ్చు అయినా ఒక్క చేతితో ఎన్ని వాహనాలైనా ఆపగలడు. ఎవరతను ?

జ) ట్రాఫిక్ పోలీస్

## 2) చెప్పుకోండి చూద్దాం

1) ఇంకా పెళ్లికాని కుమారి - కన్యాకుమారి

2) మంచిది కాని కట్టు - తాకట్టు

3) బాధ గల చెట్టు - చింత చెట్టు

4) మంచివి గాని పాలు - కోపాలు, పాపాలు, శాపాలు

5) ప్రజల్లో ఎక్కువ మందికి ఉండే మతం - సతమతం

6) Hotel లో టీ ఎక్కడుంది - మధ్యలో

**రఘురామ్. చింతా,** NP - 11.

---

## "స్నేహం"



ఎడారి లాంటి జీవిత
పయనంలో
అలసి పోనివ్వక గొడుగు పట్టి
నడిపించే అనురాగ మల్లిక స్నేహం.

**కె. రాజు,** TA - 33

# మనసు పయనం

ఓ..... ప్రియ నేస్తమా!
మనసు అందమైన
కొమ్మపై కోర్కెలు
రెక్కలు విప్పుకుని
మనిషిని, ఆకాశంలోకి ఎగరేస్తుంటాయి,
కాని! పరిస్థితులు వాటికి
అడ్డంగా పయనిస్తూ!
తూటాలై కాల్చి పారేస్తుంటాయి.
ఈ రంగు రంగుల ప్రపంచంలో మనసు,
ఒడిదుడుకుల కష్టాల కడలిలో కరిగి పోతూ,
తన ఆందోళన వ్యక్తం చేస్తుంది.
ఏదో చెయ్యాలి.
ఇంకేదో సాధించాలి,
తను తపన పడుతుతూ, ఆరాట పడుతూ
ఉన్న సమయంలో!
విషపూరితమైన కాలనాగు కాటేస్తుంది.
ఊగిసలాడే నీ బ్రతుకును గూర్చి
ఆలోచించవే మనసా!

**పి. అల్ఫన్స్ లిగోరి, ఫిజిక్స్ లాబ్ అసిస్టెంట్.**

# నవ్వుకుందాం................రా.

1) ఒకడు అప్పుడే గుడికి వెళ్ళి వచ్చి తన భార్యతో ఇలా అంటున్నాడు.

భర్త :- ఏమేయ్! నీకు మతిమరుపు మరీ ఎక్కువయింది. ఈ చెప్పులు నావి కావు. ఇంతకీ ఇవి ఎవరివి?

భార్య :- ఏమో! గుడినుంచి వచ్చింది మీరేగా!

2)భర్త :- నేనసలు ఇంటి పనే చెయ్యనంటావ్, చూడు. ఆ రెండు బకెట్లలో ఉన్న తుక్కుని బయటికి విసిరి పారేశాను.

భార్య :- అయ్యో అయ్యో ఆ రెండు బకెట్లలో ఉన్నవి ఉతకడానికి నానబెట్టిన బట్టలండీ!

3) ఒక పోస్టాఫీస్ లో గోడమీద "నిశ్శబ్దంగా ఉండవలెను" అని రాసి ఉంది. అప్పుడు అక్కడ ఉన్న ఒకడు దాని క్రిందనే "అధికారులు నిద్రించుచున్నారు " అని రాశాడు.

4) టీచర్ :- రాజేష్ ! ఆస్తిమూరెడు, ఆశ బారెడు వంటిదే మరో వాక్యం చెప్పు.

రాజేష్ :- మా చదువులు వేలెడు, మేము చెల్లించే ఫీజులు బోలెడు.

5) మాష్టారు :- ఒరే గోపి! భూమికి, చంద్రుడికి మధ్యదూరం ఎంతో చెప్పు.

మ్మో అంతస్కేలు నా దగ్గర లేదు సార్.

జి. రాజేష్, AEM - 13.

మీరు ఎంత ఆనందంగా ఉండాలని నిర్ణయించుకుంటారో అంత ఆనందంగా ఉంటారు.

# పగిలిన హృదయం

**జి. రాజేష్**, AEM - 13

పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగం నుంచి ముష్కోలోయలో అర్థరాత్రి ఖలీలుల్లా (33) స్టెన్‌గన్ పట్టుకొని నడుస్తున్నాడు. అతడి వీపుకు బ్యాగ్ ఉంది. అందులో పవర్ ఫుల్ బాంబులున్నాయి. నెత్తిని కప్పేస్తూ దళసరి మంకీక్యాప్, గాలి చొరవ శక్యం కాని దుస్తులు, మిలట్రీ బూట్లు ధరించి చేతిలో పెన్ టార్చి వెలుగులో నడుస్తున్నాడు. వెన్నెలలో వెన్నముద్దలా కదుల్తున్నాడు. అతడి వెనుక ఎనిమిది మంది అదే వేషాలలో గన్స్ చేతబట్టి అనుసరిస్తున్నారు. మధ్య మధ్య రివ్వును వీచే చలిగాలులకు కళ్ళు టపటపలాడిస్తున్నారు.

"ఈ దారి చాలా కష్టంగా ఉంది. సైనికుల పహారాకూడా పకడ్బందీగానే ఉన్నట్టుంది! అక్కడక్కడ లైట్స్ మినుకు మినుకు మంటున్నాయి. ఆగి అన్నాడు ఒకడు. జవాబుగా ఖలీలుల్లా తలూపుతూ "తప్పదుమరి, కష్టపడాలి. మనందేశం కోసం ప్రాణాలు అర్పించే వాళ్ళం కాదు. మనకు కావాల్సింది డబ్బు. అది ఆ పాకిస్థాన్ ఇస్తుంది. పుట్టి పెరిగిన భారతదేశంలో చిచ్చు పెడుతున్నాం. రేపు భారతదేశం ఇస్తే పాకిస్థాన్‌లో పేలుళ్ళు సృష్టిస్తాం " చెప్పాడు. " నిజమే మన ఆకలి తీరే మార్గం ఈ కిరాయి వృత్తి కనుక సాహసం చేస్తున్నాం. కానీ ఇప్పటికి మనవరకు బాగా సంపాదించాం. ఇక ప్రశాంతంగా ఏదైనా వ్యాపారం చేసుకోవచ్చుగా " అన్నాడు మరొకడు.

" పొరపాటు, మనం మానుకోవాలనుకున్నా ఇప్పుడు ఈ వృత్తిలోంచి అంతతేలిగ్గా బయట పడలేం. మనం పోట్టనింపుకోవడానికి సరిపడా డబ్బులు ఎప్పుడో సంపాదించాం. అలా అని దీనికి ఫుల్ స్టాప్ పెట్టలేం. అది మన చేతుల్లో లేదు. చేతనైనంత సంపాదించి కుటుంబ సభ్యులకు ఇవ్వాల్సిందే. వాళ్ళయినా సుఖపడతారు" ఇలా మాట్లాడుకుంటూ వారు కేరన్‌దిశగా బయలుదేరారు.

ఖలీలుల్లా బీహార్ ముస్లిం. చదివింది డిగ్రీ. ఉద్యోగం దొరక్క పాట్నాలో రోడ్డు ప్రక్కన టీ స్టాల్ పెట్టుకున్నాడు. పెద్ద కుటుంబాన్ని నెట్టుకురావడానికి తెగ ఇబ్బందులు పడేవాడు. అప్పుడే అక్బరుద్దీన్ (45) అనే కాశ్మీర్ ముస్లిమ్ కలిశాడు. అతడి బోధనల వల్ల కిరాయికి పనిచేసేందుకు సిద్ధపడ్డాడు. ఫలితంగా లక్షలు ముట్టాయి. అయితే పనిమాత్రం చాలా ప్రమాదకరమైనది. బాంబులు, ఇతర పేలుళ్ళకు సంబంధించిన సామాగ్రిని, తీవ్రవాదులకు చేరవేస్తూ అవలీలగా ఎంతో డబ్బు సంపాదించాడు. అయితే తన సంపాదనను కుటుంబానికి అందివ్వలేక పోయాడు. నాలుగేళ్ళుగా పాట్నా తిరిగి వెళ్ళలేదు. అక్కడ ఇటీవల పోలీసుల నిఘా కూడా మొదలైంది. దాంతో ఇంటికి ఉత్తరాలు రాయడం మానేసి ఫోన్ ద్వారా క్షేమ సమాచారం తెలుసుకుంటున్నాడు.

ఈవిధంగా ఆలోచనలో మౌనంగా సాగిపోతున్న ఖలీలుల్లా ఈ లోకంలోనికి వచ్చి పరిసరాలను గమనించాడు. "కేరన్ దిశకు చేరాం" అని నిర్ధారించుకొని వంగి పాకుతూ ముందుకు వెళ్ళసాగాడు. అక్కడ సైనికుల జాడలేదు. అందరూ ముళ్ళ కంచెలోంచి జొరబడ్డారు. భారత గడ్డ మీద కాలు పెట్టిన మరుక్షణం ఎందుకో 'తను చేస్తుంది తప్పు' అని ఖలీలుల్లాకు అనిపించింది. ఇలా ప్రతిసారి అనిపిస్తుంది. గుండెలు ఎవరో నలిపినట్లుగా బాధ, ఏడుస్తుంటాడు. కాని తనకు డబ్బు ముఖ్యం. ఒప్పుకున్న పనిచేయడమే తెలుసు. కేరన్ దిశలో చకచకా సాగిపోతున్న ఖలీలుల్లా కిరాయి మూకపై ఆకస్మికంగా గన్స్ పేలాయి. ఊహించని హఠాత్పరిణామానికి తేరుకుని గన్స్ ఎక్కుపెట్టే లోపే అంతా నేలను

కరుచుకుపోయారు. పొంచి ఉన్న భారత సైనికులు శవాల్ని చుట్టుముట్టారు. మిలట్రీ వ్యానులో శవాలు వేసుకుని తీసుకుపోయారు.

ఖలీలుల్లా ప్రాణం పోలేదు. సైనిక శిబిరం వద్ద ఎండలో పడున్న శవాల కుప్పలో మూలుగులు వినిపించే సరికి సైనికులు అతడ్ని బయటకు తీశారు. 'వీడి ద్వారా ఏమైనా రహస్యాలు రాబట్టాలి' అనుకున్న మిలట్రీ అధికారులు అతడ్ని ఎమర్జెన్సీ ఆసుపత్రికి తరలించారు. ఖలీలుల్లా జాతకం మొత్తం అధికారులకు అందింది. ఖలీలుల్లా తమ్ముడు సాదిక్ (25) ను అదుపులోనికి తీసుకొని ఖలీలుల్లా గురించిన వివరాలు అడిగారు. అతడికి ఖలీలుల్లా ఏదో వ్యాపారం చేస్తున్నట్టుగానే తెలుసు. కాని విషయం తెలిశాక 'ఇంతటి దేశ ద్రోహానికి పాల్పడ్డాడా!' అని సాదిక్ నమ్మలేకపోయాడు. "భయ్యా! ఎలా ఉంది?" అడిగాడు సాదిక్, కళ్ళు తెరిచిన అన్నకేసి చూస్తూ 'ఓకే' అన్నట్టుగా తలూపాడు ఖలీలుల్లా. ఖలీలుల్లా గదిలో అధికారులు స్పెషల్ కెమెరాలను అరేంజ్ చేసి దూరంగా కంప్యూటర్లో అక్కడ జరుగుతున్న దాన్ని గమనిస్తున్నారు. అప్పుడు సాదిక్ "ఏమిటిదంతా! ఎందుకు చేశావు ఇలాంటి పనులు"? అని అడిగాడు. "మన పేదరికం. భారతగడ్డపై పుట్టిన నాకు ఈ దేశం ఏమిచ్చింది అనుకున్నాను నా దేశానికే ద్రోహం చేశాను. జీవితాన్ని నాశనం చేసుకున్నానని" ఏడ్చుకుంటూ చెప్పాడు ఖలీలుల్లా. ఇదంతా అధికారులు గమనించారు. అయినా వారికి తీవ్ర వాదుల రహస్యాల గూర్చి తెలియరాలేదు. చాలా తెలివిగా మాట్లాడుతున్నాడని అధికారులకు అర్థమైపోయింది. సరిగ్గా అప్పుడే ఒక వార్డు బోయ్ వచ్చాడు. "ఖలీలుల్లా నన్ను గుర్తుపట్టావా? నేను ఉస్మాన్ మనిషిని"లో గొంతుతో చెప్పాడతను. అతనికి అమృతసర్‌లోని ఒక అడ్రస్ ఇచ్చాడు ఖలీలుల్లా అతని దగ్గరకు వచ్చిన వ్యక్తి కూడా ఉగ్రవాదులలో ఒకడు రహస్యాలను చెప్పమంటూ వచ్చాడు. "ఆ పాత ఇల్లే నాస్థావరం. అక్కడ నా కార్యకలాపాలన్నీ గోడపైన పెన్సిల్‌తో రాసి పెట్టాను. వాటిని జాగ్రత్తగా చదివితే తెలుస్తుంది వెళ్లు' ' అని ఖలీలుల్లా అతనికి చెప్పాడు. వార్డుబోయ్ వెళ్ళి పోయాడు. ఖలీలుల్లా తన తమ్ముడిని పిలిచి ఏ బ్యాంకులో ఎంత డబ్బు ఉందో చెప్పి దాన్ని విత్ డ్రా చేసుకోమని చెప్పి చనిపోయాడు. తరువాత ఖలీలుల్లా ఆత్మహత్య చేసుకున్నాడని నిర్ధారించి అధికారులు చెప్పారు.

ఖలీలుల్లా నిజంగానే ఆత్మహత్య చేసుకున్నాడు. అమృత్‌సర్‌లో ఖలీలుల్లా ఇచ్చిన అడ్రసును ఇంటిలిజెన్స్ అధికారులు పట్టుకున్నారు. పాతకాలపు ఇల్లు లారీ డ్రయివర్లు, బ్రోకర్లు ఉండే కాలనీ అది ఖలీలుల్లా పేరు చెప్పాక ఒక ముసల్ది తాళం చెవి ఇచ్చింది. లోపలికి వెళ్ళి గోడలపై రాతలు చదివారు. తీవ్రవాదులకు సహకరించిన వారి గురించికాని, వారికి సంబంధించిన ఎలాంటి రహస్య వివరాలూ అక్కడ లేవు.

"నేను నా దేశానికి ద్రోహం చేశాను. నేనొక దేశ ద్రోహిని ఎవరూ ఈ దేశం నాకేమిచ్చింది' అని ప్రశ్నించుకోవద్దు. "దేశానికి మనమేం చేస్తున్నాం" అనుకోండి. అప్పుడే ఈ జన్మకు సార్థకత సిద్ధిస్తుంది" వంటి నీతులు అక్కడ కనిపించాయి. ఖలీలుల్లా పశ్చాతాపమే అడుగడుగునా కనిపించింది. అంతేగాని తీవ్రవాదుల గుట్టురట్టు చేసే ప్రయత్నమేది అతను చేయలేదు. అలా చేస్తే అతడి కుటుంబాన్ని తీవ్రవాదులు వదిలిపెట్టరని ఖలీలుల్లాకు తెలుసు. ఆ భయంతోనే అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు ' అని అధికారులు సరిపెట్టుకున్నారు.

"మోకాళ్ళ మీద జీవించడం కన్నా నీ కాళ్ళ మీద నిలబడి చనిపోవడం మేలు" (డొలారెస్ ఇబ్రురి).

# "గురుదేవోభవ"

సయ్యద్ హబీబుల్లా, DP-9

బాలబాలికల భవిష్యత్తుని బాగుపరిచి భద్రపరిచే బాధ్యతను స్వీకరించి వారి బతుకులకు బంగారు బాట వేసే బహుముఖ ప్రజ్ఞాశాలి ఈ గురువు. మనకు ఎల్లప్పుడూ విద్యతో పాటు నీతి నియమాలను న్యాయాన్ని, క్రమశిక్షణను సామాజిక బాధ్యతలను ఇలా ఎన్నో విషయాలను బోదిస్తారు మనలను సంస్కార వంతులుగా తీర్చి దిద్దుతారు. సమాజములో అత్యుత్తమ వ్యక్తిగా, నీతికి న్యాయానికి నిదర్శనముగా వుంటారు. ప్రతి శిష్యుడిని సన్మార్గములో నడిపిస్తారు. జీవితములో ఎటువంటి ఒడిదుడుకులు వచ్చినా ఎదుర్కొనే మనోధైర్యాన్ని మనలో కలిగిస్తాడు. మన సుఖ మయ జీవితాలకు పునాది వేస్తారు. ఈ గురువు బ్రహ్మ రాతను త్రిప్పిరాయగల సమర్థుడు, దైవ సమానుడు, సహనశాలి, శాంతిప్రియుడు, నిస్వార్థ పరుడు, కరుణామయుడు, పరోపకారి, విద్యార్థులకు కనిపించే దైవము. ముండ్ల బాటను పూల బాటగా మార్చే మహానుభావుడు.

ఒక విద్యావేత్త గానీ, పారిశ్రామిక వేత్త గానీ, కళాకారుడే గానీ, క్రీడా కారుడే గానీ ఇలా ఎవ్వరైనా గానీ, గురువు లేకుండా ఆయా విషయాలలో సంపూర్ణ పరిజ్ఞానమును పొందలేరు. ప్రయోజకులు కాలేరు. మనలను సన్మార్గములో పెట్టే ఉద్దేశ్యముతో ఎప్పుడైనా మనపై ఆగ్రహాన్ని వ్యక్త పరచినా అది క్షణికం మాత్రమే. ప్రతి గురువు తన శిష్యులు తనకంటే గొప్పవారిగా వుండాలనే కోరుకొంటాడు. మనము ప్రయోజకులమై ఉన్నత శిఖరాలను అదిరోహిస్తే మొట్టమొదట సంతోషించేది ఈ గురువే. మన మిత్రులు, సన్నిహితులు, బంధువులు ఎవరైనా అభివృద్ధి చెందుతూ వున్నారంటే మనలో అసూయ పుడుతుంది. కానీ మన గురువు మన అభివృద్ధిని చూచి గర్వపడుతూ గొప్పగా పది మందికి చెప్పుకుంటాడు. ఏ బంధము లేకున్నా మన ఉన్నతిని కోరుకుంటాడు. మన ఆనందాన్ని చూచి మురిసిపోతాడు. చూశారా గురువు ఎంత నిస్వార్థపరుడో, ఇంతటి నిస్వార్థపరులు మరొకరు ఈ లోకములోనే వుండరు.

కబీర్ దాస్ గురువు యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ ఈ విధముగా అన్నాడు. "నాకు గురువు భగవంతుడు ఒక్కసారిగా ఎదుటపడితే మొదట నేను గురువుకే పాదాభివందనం చేస్తాను ఎందుకంటే భగవంతుని యొక్క స్వరూపాన్ని నాకు తెలియచేసింది గురువే కాబట్టి " గురుశిష్యుల అనుబంధాన్ని వివరిస్తూ శిష్యుని వద్ద నుండి ఏమీ ఆశించని గురువే నిజమైన గురువు. అలాగే గురువుకి తన సర్వస్వం అర్పించేందుకు సిద్దముగా వుండే వాడే నిజమైన శిష్యుడు. దీనికి ఉదాహరణగా ద్రోణాచార్య ఏకలవ్యులను చెప్పవచ్చు. ద్రోణాచార్య గురు దక్షిణగా ఏకలవ్య అంగుళీకాన్ని కోరిన వెనువెంటనే అర్పించి నిజమైన శిష్యుడు అయినాడు. తన శిష్యుడు నుండి అంగుళీకాన్ని గురుదక్షిణగా ద్రోణాచార్య కోరనట్లయితే ఏకలవ్యుడిని దుర్యోదనుడు తన సైన్యములో కలుపుకొనే వాడు. తద్వారా ఏకలవ్య దుష్ట సాంగత్యము వలన దుష్టుడు అయ్యేవాడు. తన శిష్యుడు దుష్టుడిగా మారకూడదనే ఉద్దేశ్యముతోనే ద్రోణాచార్య ఏకలవ్య అంగుళీకాన్ని కోరాడు.

పూర్వపు రోజుల్లో ఏవిద్యనైనా అభ్యసించవలెనంటే శిష్యుడు తను వారందరిని విడిచి గురుకులం చేరి భక్తి శ్రద్దలతో గురువులకు సేవలు చేయ వలసి ఉండేది. కానీ నేడు మనకు ఏవిధమైన శ్రమ లేకుండానే గురువులు మన చెంతనే ఉన్నారు. కానీ మనము వారిని నిర్లక్ష్యము చేయుచున్నాము. మనలోనే కొందరు పూజింపవలసిన గురువును అగౌరవపరచుచున్నారు. ఇది ఎంత వరకు భావ్యము?

"కుమ్మరి మట్టితో ఏ రూపాన్నయినా చేయగలడు.  మన గురువు కుమ్మరి అయితే మనము మట్టి వంటి వారము. మనలను ఏమి చేయదలచినా అది వారి చేతిలోనే వుంది".

"ఇలా గురువు గురించి ఎంత చెప్పినా అది వారి గొప్పతనము ముందు చాలా తక్కువే అవుతుంది".

మనము పై విషయములన్నింటిని దృష్టిలో వుంచుకొని గురువును అగౌరవపరచకుండా వారి గొప్పతనాన్ని గుర్తిస్తూ వారి సున్నిత హృదయాలకు బాధ కలగకుండా ప్రవర్తించాలి.

నేర్పరి, చమత్కారి, బుద్ధిశాలి, రూపవంతుడు, విశాల హృదయుడు "సరస్వతి పుత్రుడు", సత్యహరిశ్చంద్రుడు, జ్ఞాననేత్రుడు, ధర్మరాజు సకలకళా పోషకుడు, వాక్ చాతుర్యం గలవాడు. "అజ్ఞానమనెడి చీకటిలో జ్ఞానమనెడి జ్యోతిని వెలిగించువాడు' '.

"పామరులను పండితులుగా మార్చే పరమేశ్వరుడు." గురువు

"ఎందరో సరస్వతీపుత్రులు అందరికీ శతకోటి వందనాలు".

---

# దేనిమీద రాయను కవిత్వం

బి. ప్రసాద్, NC-44

కవిత్వం రాద్దామని కలం తీశాను.........
దేశంలో ఆహార సమస్య లేదని రాద్దామను కున్నాను.
కానీ ఆకలితో తల్లడిల్లే అనాథలను చూసి రాయలేక పోయాను!
తాగునీటికి కొదువలేదని రాద్దామనుకున్నాను,
కానీ మంచినీటి కోసం మైళ్ళ దూరం పోతున్న మహిళలను చూసి ఎలా రాయను?
ఎటు చూసినా వెలుగే అని రాద్దామనుకున్నాను,
కానీ కరెంట్ లేని పల్లెలెన్నో ఉన్నాయిగా మరి!
అందరూ అక్షరాస్యులే అని రాద్దామంటే,
ఓనమాలు తెలియని బాల కార్మికులెందరో మరి!
విద్యార్థులే రేపటి పౌరులని రాద్దామనుకున్నాను,
కానీ నిరుద్యోగుల సంఖ్య చూసి కాగితం మీద కలం పెట్టలేదు!
వరకట్నం నశించాలి అని రాద్దామంటే అది ముసుగేసుకు తిరుగుతుంది మరి.....!
అవినీతి అనేది లేదు మాదేశంలో, ఇది కర్మభూమి అందామంటే,
దేశంలో అన్నిచోట్ల అదే తాండవిస్తుంది కదూ!
ఎక్కడున్నది ఉగ్రవాదం అని రాయనా.....!
అమ్మో ! బిన్ లాడెన్ చంపెయ్యడూ......!

శుభలేఖ



ఆహ్వానము

శుభవేళ　　　　శుభమస్తు　　　　శుభలగ్నం

**రాఘవయ్య గారి అబ్బాయి అయిన**

**చి॥ అప్పల అప్పారావు** కి

**సీతారత్నం గారి మనుమరాలు అయిన**

**చి॥ల॥సౌ॥ రెండు జళ్ళ సీతకి**

చూపులు కలిసిన శుభవేళ లోనే తొలిప్రేమలో పడ్డ ఈ సాహసవీరుడు
సాగరకన్యలకు పెళ్ళి నిర్ణయం అయినది.

**శుభలగ్నం :-** సూర్యవంశములో పుట్టిన అప్పారావుకి, చంద్రవంశంలో పుట్టిన సీతకి సింహరాశి, అశ్వని నక్షత్రం నందు అర్ధరాత్రి 12:30 గం॥ని॥లకు పెళ్ళి నిర్ణయం అయినది. (తారీఖు ఏప్రియల్ ఒకటి)

**పెళ్ళిపందిరి :-** కిరాయి దాదా వీధిలోని సాంబయ్య కిళ్ళీకొట్టు వెనుక, లేడీస్ టైలర్ షాపు ప్రక్కన ఉన్న లేడీస్ & జంటిల్‌మెన్ క్లబ్బులో పెళ్ళి ఆనందంగా జరుగును.

**విందు :-** నెక్లెస్ రోడ్డులోని బాబాయ్ హోటల్లో ఘనంగా రెండు 'గారె' ఒక'టీ' యివ్వబడును.

**విన్నపం :-** కావున తామెల్లరు విచ్చేసి, నా మనసంతా నువ్వే అంటున్న అప్పారావుని, నువ్వేకావాలి అంటున్న సీతని చిరునవ్వుతో తలంబ్రాలను చిరుజల్లులుగా కురిపించాలని ప్రార్థన.

**బంధువులు :-** పెద్దన్నయ్య బాలకృష్ణ, అన్నయ్య చిరంజీవి, తమ్ముడు పవన్ కళ్యాణ్, బావా బామర్దులైన, సుమన్, కృష్ణంరాజు, అక్కమొగుడైన రాజశేఖర్, మామగారైన దాసరి, అల్లుడుగారైన మోహన్‌బాబు, బాబాయ్ బ్రహ్మనందం, అభినందనలతో......................

ఇట్లు
**సీత తల్లిదండ్రులు**
**శ్రావణి సుబ్రహ్మణ్యం.**

**ఎ. దుర్గా గణేష్ రెడ్డి**, NP - 28

# ఆంధ్రా లొయోలా కళాశాల

# తెలుగు అక్షరమాల

**అ**ది క్రమశిక్షణకు మారు పేరైన

**ఆ**ంధ్రా లొయోలా కళాశాల ప్రాంగణము

**ఇ**ది విద్యతో పాటుగా విజ్ఞానమునకు పెట్టింది పేరు.

**ఈ** కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇపుడు ఎన్నో

**ఉ**న్నత శిఖరాలను అధిరోహించి జ్ఞానపు

**ఊ**టను ప్రపంచపు నలుదిశలా వ్యాపింపచేయుచున్నారు.

**ఋ**షుల వలె జ్ఞాన దీక్షను కొనసాగించి

**ౠ**క్షుల వలె ఇతర ప్రాంతములకు పయనించి

**ఎ**న్నో దేశాలలో కళాశాల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపచేయుచున్నారు.

**ఏ** ఇతర కళాశాలల యందు కన్పించని విశేష ప్రయోజనములను,

**ఐ**రావతము వలె విశాలమైన ప్రాంగణములను

**ఒ**క్కటేమిటి ప్రతి విషయములోను

**ఓ** నూతనత్వమును కలిగి తన

**ఔ**చిత్యమును చాటి చెప్పునది ఈ కళాశాల కనులకు

**అం**దమైన ఉద్యానవనములతో

**అః** అని బాధతో కాక ఆహా అని తలపింపచేయుచున్నది.

**క**ళలను ప్రోత్సాహిస్తూ, క్రమశిక్షణారాహిత్యమును

**ఖ**ండిస్తూ, విద్యార్థుల ఉన్నతి కోసం

**గ**ణనీయంగా కృషి చేస్తూ, తప్పు చేసిన వారిని

**ఘ**ర్జిస్తూ విద్యార్థుల బాగు కోసం నిరంతరం ఇక్కడి గురువులు తపిస్తూంటారు.

**చ**క్కగా చదివే పేద విద్యార్థులను స్కాలర్‌షిప్‌లతో ప్రోత్సాహిస్తూ దూర ప్రాంతాల విద్యార్థులకు

**ఛ**త్రమును కల్పించి, వారిలో పేరుకొని ఉన్న

**జ**డ జాడ్యములను తొలగించి, వారిలోని విజ్ఞాన

**ఝ**రిని బహుగా వెలికి తీస్తున్నారు. విజ్ఞాన బా

**ట**ను విద్యార్థులకు చూపిస్తూ ఉపాధ్యాయులు, గురుకుల-మ

**ఠ**ములనే మరిపిస్తూ విద్యా బోధన చేస్తూండ

**డ**మే కాక ప్రతి విషయంలోనూ సహకరిస్తూ గా

**ఢ**మైన అనురాగమును చూపిస్తూ విద్యార్థుల అభివృద్ధికి గ

**ణ**నీయంగా కృషి చేస్తూ ఉంటారు.  కాలేజీ పూర్తయిన

**త**రువాత కూడా తమ అమూల్య సందేశాలతో విజయ ప

**థ**మును నిర్దేశిస్తూ కళాశాల ఉన్నతికి తమదైన కృషిని

**ద**ట్టిస్తున్నారు. అంతేకాక ఈ లయోలా కళాశాల కుంజర యూ

**ధ**ంబు దోమ కుత్తుక జొచ్చెన్ అను సూక్తిని జ్ఞప్తి చేయు

**న**ట్లు గొప్ప లెక్చరర్లను, మేనేజ్‌మెంట్‌ను, భవన ప్రాంగణములను సమాహారంగా కలిగి ఉంది.

**ప**ందొమ్మిది వందల 54లో స్థాపించబడి 76లో నాగార్జున యూనివర్సిటీ పరిధిలోకి చేరి గొప్ప

**ఫ**లితాలనిస్తూ 1988లో అటానమస్‌గా మార్చబడినది.

**బ**ంగారు బాటను విద్యార్థులకు కల్పిస్తూ 48 వసంతాలను

**భ**ద్రంగా తనలో ఇముడ్చుకొంది.  విద్యాబుద్ధులతో పాటుగా

**మ**ంచి కెరీర్‌ను విద్యార్థులకు అందిస్తోంది లయోలా కళాశాల.

**య**ధేచ్ఛగా 50వ వసంతానికి దగ్గర పడుతూ క్రొత్త

**ర**కపు ప్రణాళికలెన్నో ప్రవేశపెడుతున్నది.  NCC, NSS వంటి కార్యక్రమాలనే కాక

**ల**యోలా, క్రీడలను, సాంస్కృతిక కార్యక్రమాలను, క్విజ్‌లు, సైన్స్ ఎగ్జిబిషన్‌ల

**వ**ంటి వాటిని కూడా ప్రోత్సాహిస్తూ, క్యాంటీన్, లైబ్రరీ. హాస్టళ్ళను కలిగి

**శ**తధా విద్యార్థులకు సహకరిస్తుంది.  అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలను కల్గి

**ష**డ్రుచులను మించినట్లుగా అన్ని రంగములను తనలో ఇముడ్చుకొంది.

**స**ప్తస్వర రాగరంజితమైన భవిష్యత్తును విద్యార్థులకు ప్రసాదిస్తోంది.

**హ**రితవనంలో ఆనందంగా విహరించే లేళ్ళ వలె లయోలా ప్రాంగణంలో విద్యార్థులు స్వేచ్ఛగా సర్వ క

**ళ**లలోను తమ ప్రగతిని ప్రదర్శిస్తూ అభివృద్ధి దిశలో పురోగమిస్తూ

**క్ష**ణం కూడా విరామం లేకుండా, జన్మభూమి వంటి సాంఘిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటూ

కళాశాలోన్నతికి కొ

**ఱ**కు తమదైన ప్రత్యేక పాత్రను పోషిస్తూంటారు.

**యస్. ఎల్. జయానందరాజు, NEP-52**



11)

# "ఒక నిమిషం"

అది జనవరి 1వ తారీఖు. ప్రజలందరు నూతన సంవత్సరమును ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. అదే రోజు నేను బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఒక మధ్య వయస్సు కలిగిన స్త్రీ నా దగ్గరకు వచ్చి దీనంగా నిలుచుంది. ఆమెను చూడటానికి ఒకప్పుడు మంచి జీవితం అంటే విలాసవంతమైన జీవితం గడిపినదానివలె ఉంది. కొద్దిసేపటి తరువాత నేను ఆమెను ప్రశ్నించగా ఆమె ఈ విధంగా సమాధానం చెప్పసాగింది.

ఆమె పేరు "లక్ష్మమ్మ". వారిది మధ్య తరగతి కుటుంబం. వారికి ఒకే ఒక కుమారుడు. ఒక్కడే కొడుకు కావటం వలన భార్య, భర్తలు ఇద్దరు కష్టపడి, తిండి తినీ తినక పస్తులుండి ఆ కొడుకుని "డాక్టర్" చదువు చదివించారు. కానీ ధనము సంపాదనతో కళ్ళు మూసుకొని పోయిన ఆ కుమారుడు తన తల్లి, దండ్రులను బయటకు గెంటివేశాడు. ఆ అవమానం భరించలేక ఆమె భర్త మానసికంగా బాదపడి మరణించాడు. తదుపరి ఆమె బయటకు వచ్చి జీవితం గడుపుతోంది.

ఇంతకు వారు చేసిన తప్పు ఏమిటి? కష్టపడి కొడుకును డాక్టర్ చదువు చదివించడమా?

**ఫ్రెండ్స్,**

కేవలం ఈ ఒక్క కుటుంబంలోనే కాదు. ఇటువంటి కథలు ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి కుటుంబంలో అనునిత్యం మనకు ఎదురయ్యే సంఘటనలే.

ప్రస్తుత మన సమాజంలో "తల్లి, దండ్రులను" భారంగా బావించే పిల్లలెందరో ఉన్నారు. కొన్ని కుటుంబాలలో వృద్ధులైన తమ తల్లి, దండ్రులను పిల్లలు పంచుకుంటారు. తల్లి ఒకరి దగ్గర అని, తండ్రి ఒకరి దగ్గర అని పోటీ పడతారు. కేవలం వీరి కోసమే అనుకుంటా వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేశారు? మన సమాజంలో ప్రతిదినము మనకు ఎదురయ్యే వ్యక్తులలో ఇటువంటి చరిత్ర గలవారు ఎంతో మంది ఉంటారు.

తల్లి, దండ్రులు వృద్ధాప్య సమయంలో మన నుంచి ఆశించేది మన సంపాదనో, లేక మనము పెట్టే రెండు మెతుకులో కాదు! వారు మననుండి ఆశించేది మన "ప్రేమ", "ఆదరణ". ఈ అంశాలను మనం గమనిస్తే మనజన్మ ధన్యమవుతుంది.

**ఫ్రెండ్స్,**

నా కోరిక ఏమిటంటే తరువాత రాబోయే తరం మనది. మనకు ఎదురయ్యే ఇటువంటి పరిస్థితిని మనం మానవత్వంతో "ఒక్క నిమిషం" ఆలోచించి నిర్ణయం తీసుకుందాం! మన "ప్రేమ", "ఆదరణ" వారికి అందేలా కృషి చేద్దాం. ఎందుకంటే అది మన నైతిక బాధ్యత.

**టి. రత్తయ్య బాబు, NEH-06**

# ఆకాశం నీ హద్దు - అవకాశం వదలొద్దు

అలెగ్జాండ్రియాలోని ప్రఖ్యాత గ్రందాలయం తగలబడిపోయినప్పుడు గ్రంథాలన్నీ బూడిద కాగా ఒకే ఒక్క పుస్తకం మిగిలిందట. కానీ అదేమీ పెద్ద విలువయిన గ్రంథం కాదు. కొద్దోగొప్పో చదువ గలిగిన ఒక పేదవాడు ఓ నాలుగు రాగి నాణాలిచ్చి ఆ పుస్తకం కొనుక్కున్నాడు. తీరిక సమయంలో ఆ పుస్తకం తిరగేసేవాడు. ఆ పుస్తకంలో అతనికి చదవడానికి ఆసక్తికరమైనదేమీ దొరకలేదు.

అయితే పేజీల మధ్య అదృష్టం ఒక రాగి రేకు రూపంలో దొరికింది. తాకిన దానిని బంగారంగా మార్చగలిగే ఒక అపురూపమయిన "ఉచ్‌స్టోన్" కు సంబంధించిన రహస్యం ఆ రేకుపై లిఖించి ఉన్నది. ఆ "ఉచ్‌స్టోన్" ఫలానా సముద్ర తీరాన లక్షలాది గులకరాళ్ళలో ఒకటిగా కలిసిపోయి నిక్షిప్తమై ఉందని దానిని కేవలం కంటితో చూసి పోల్చుకోవడం నరుడి తరం కాదని ఆ వాక్యాలు వివరించాయి. అసలు రహస్యం, మిగిలిన రాళ్ళన్ని పట్టుకొంటే చల్లగా ఉంటాయి. కానీ ఆ 'టచ్‌స్టోన్' మాత్రం పట్టుకొంటే నులివెచ్చగా ఉంటుందని ఆ రేకు రహస్యం తెలిపింది.

ఈ జన్మకి తన పేదరికం దూరంగా పారిపోతుందనే సంబరంతో ఆ పేదవాడు తనకున్న తట్ట బుట్ట అమ్మేసి కొన్ని నెలలకు సరిపడే ఆహార పదార్థాలు కొనుక్కొని సముద్ర తీరాన గుడారం వేసి అన్వేషణ ప్రారంభించాడు.

ఒకొక్క రాయిని పట్టుకొని అదిచల్లగా తగలగానే దూరంగా విసిరివేయడం ప్రారంభించాడు. అయితే తిరిగి పరీక్షించిన రాయినే పరీక్షిస్తున్నట్లు గ్రహించి, ఈసారి నుంచి పరీక్షించిన రాళ్ళను సముద్రం లోనికి విసిరివేయడం మొదలుపెట్టాడు.

రాయి అందుకోవడం, అది చల్లగా ఉండటం, సముద్రంలో విసిరివేయడం, ఇలా రోజులు వారాలు నెలలుగడచిపోయాయి. అయినా అతడు విరామం లేకుండా చుక్కలుండగానే మొదలుపెట్టి చుక్క పొడిచేంత వరకు అనుదినం అన్వేషిస్తుండగా ఒక రోజున అతడి చేతికి వెచ్చగా ఉన్న రాయి తగిలింది. అది వెచ్చగా ఉందని గ్రహించే లోపుగానే అతడు యాంత్రికంగా దానిని సముద్రం లోకి విసిరివేశాడు. నెలల తరబడి దొరికిన రాయిని దొరికినట్లు నీళ్ళలోనికి విసిరివేయడం ఒక అలవాటుగా అతని మనసులో రిజిష్టర్ అయిపోయింది. అందుకే అతనలా చేసాడు

దీన్నిబట్టి అవకాశం దొరకటం ఎంత కష్టమో దాన్ని నిలుపుకొని ఫలితాన్ని పొందటం కూడా అంతే కష్టం అని ఈ గ్రీకు కథ వలన మనకు తెలుస్తుంది. ఈ పోటీ ప్రపంచంలో మనం నిలబడాలి అంటే మనం కూడా మారాలి. కాలానుగుణంగా జరిగే మార్పులను మనం అంగీకరించాలి. మంచిని సుమా!

మనల్ని మనం ఎప్పటి కప్పుడు అప్ టు డేట్ చేసుకొలేకపోతే చాలాకష్టం. సరైన సమయంలో, సరైన కాలంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఏదో ఇంత వరకు చదువు కున్నాం, మనకు మన హోదాకు సరిపోయిన ఉద్యోగం

సంపాదించుకున్నాం అని కాకుండా మనకున్న అవకాశాలతోనే మనల్ని మనం నిత్య నూతనంగా మార్చుకోగలగాలి. ఏదైనా పనిని మొదలు పెట్టినప్పుడు అమ్మో! చేయగలమా? అదీ, ఇదీ అని ఊరికే బెంగ పడకూడదు. Try, But you must know your limits. ఒక పనిని ప్రారంభించేటప్పుడు సాధ్యాసాధ్యాలను లాభనష్టాలను బేరీజు వేసుకోగలగాలి. కానీ మనకు లభించింది అవకాశమో, అవసానమో గుర్తించగలగాలి.

ఏలాగో అలా బ్రతికేద్దాం అనుకొనే వాళ్ళకేమోకాని, నూతనత్వం సృజనాత్మకత కోసం ఆరాటపడే వాళ్ళకు ఈ ప్రపంచం ఒక పెద్ద బంగారు గని. త్రవ్విన కొద్దీ బయటపడే నిధి వంటివి అవకాశాలు. ప్రపంచంలో అన్నిటికన్నా విలువైనది కాలం! మనమేమిటో మనకు తెలియచెప్పేది మనం ఎదుర్కొనే సవాళ్ళే!

Impossible is the word in the dictonary of fools only.

గగనాన ధృవతారగా నిలిచిపో, గమ్యాన్ని నేర్పుగా నీ చేజిక్కించుకో

**ఎమ్. రవీంద్రనాథ్,** NZ - 26

# భావ వ్యక్తీకరణ

**విజయ్, అజయ్** అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. విజయ్ చాలా పేదవాడు. అజయ్ గొప్పింటివాడు. అజయ్ ఒకరోజు తన స్నేహితుడైన విజయ్‌ని తనపుట్టినరోజు పండుగకు ఆహ్వానించాడు. చాలామంది గొప్పింటి పిల్లలు కూడా ఆ పుట్టిన రోజు పండుగకు వచ్చారు.

అజయ్ తల్లి అందరికీ మంచి మంచి స్వీట్లు ఇచ్చింది. మిగిలిన వాటిని పారవేయబోతుండగా విజయ్ ఆమెను గమనించి తన మనస్సులో అజయ్ తల్లి, పేదవారికి ఈ విధంగా మిగిలినవన్నీ ఇస్తే చాలా బాగుంటుంది, అని అనుకొన్నాడు. అనుకొన్నదే తడవుగా తన స్నేహితుడైన అజయ్‌కి ఆ విషయం చెప్పాడు. ఈ విషయం అజయ్ తన తల్లికి చెప్పగా ఆమె విజయ్‌ని ఎంతగానో మెచ్చుకొని ఆ స్వీట్లు పేదవారికి పంచింది.

అప్పటినుండి అజయ్ తల్లి పేదలకు సహాయం చేయడం మొదలుపెట్టింది. ఆమె సమాజంలో ఎంతో మంచిపేరును తెచ్చుకొన్నది. ఒకరోజు విజయ్, అజయ్ వాళ్ళ ఇంటికి రాగా, అజయ్ తల్లి విజయ్‌ను చూసి ఎంతో ఉప్పొంగిపోయింది.

**"మృతి వెరుగని దేవతలకన్నా నలుగురికి మేలు చేసే నరుడే మేలు".**

ఈ విధంగా విజయ్ తన భావాలను అజయ్ తల్లికి చెప్పడం వలన ఆమె వాటిని పాటించి మనసున్న వ్యక్తిగా మిగిలిపోయింది.

ఈ విధంగా మన మనసులోని మంచిభావాలను వ్యక్తపరిస్తే మనకు, ఇతరులకు కూడా చాలా మంచిది.

**ఎ. ప్రసన్న కుమార్ రెడ్డి , AB-23**

# సోమరికి పనికలిపిస్తే...

సోమరితనం ఉన్న వ్యక్తులు సాంఘికంగాను, ఆర్థికంగాను, అభివృద్ధి చెందలేరు. అంతేకాక శారీరకంగాను, మానసికంగాను అనేక అవస్థలకు గురి అవుతారు. ఒక పెద్ద సోమరిపోతుకు పని కల్పించడం వలన అతను ఎలాంటి ఫలితాలను పొందాడో ఈ చిన్న కథ ద్వారా తెలుసుకొందాం.

కృష్ణానదీ తీరాన ఒక చిన్నరాజ్యం ఉంది. దానిని జ్ఞానానందుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు. అతని రాజ్యంలోని ప్రజలు సిరి, సంపదలతో, భోగ భాగ్యాలతో సంతోషంగా జీవిస్తున్నారు. ఒకరోజు రాజుగారికి తన రాజ్యంలో ఎవరైనా సోమరితనంతో ఉన్నారా? అనే అనుమానం వచ్చింది. వెంటనే మంత్రిని పిలిపించి ఆ సంగతి చెప్పి తన రాజ్యంలో సోమరితనం కలిగిన వాళ్ళు ఎవరో తెలియజేయమన్నాడు. తన రాజ్యంలో సోమరులు ఉండకూడదనేదే అతని ఉద్దేశ్యం.

మంత్రి సోమరులను గుర్తించడం ఎలాగా అని ఆలోచించి ఒక చిన్న దండోరా వేయించాడు. ఎవరైన పనిచేయకుండ, పని చేయడం ఇష్టంలేక సోమరితనంగా ఉండేవాళ్ళకు రాజుగారు తగిన బహుమతులు ఇవ్వడమేకాకుండ వారికి ఉచితంగా కోరినవన్నీ ఇచ్చి వారిని పోషిస్తారు, కావున అలాంటి వారు రాజు సమక్షానికి రావాలని దండోర వేయించాడు.

ఇది విన్నప్రజలు విస్తుపోయి ఎక్కువ సంఖ్యలో సోమరులుగా రాజు ముందు నిలబడ్డారు. రాజుకు వారందరు సోమరులు కాదని తెలుసు. ఐనా వారిలో నిజమైన సోమరులను గుర్తించాలని నిర్ణయించుకుని వారితో ఇలా చెప్పాడు. "మన రాజ్యానికి మైలు దూరంలో ఒక పెద్ద గుహ ఉంది దాని లోపల త్రవ్వితే వజ్ర వైఢూర్యాలు దొరుకుతాయి. కావున మీ శక్తి కొలది వాటిని సంపాదించుకోమని చెప్పాడు. దానిని విన్నప్రజలు అతివేగంగా పరిగెత్తారు. కాని వారిలో ఇద్దరు మాత్రం మిగిలిపోయారు.

రాజు ఆశ్చర్యంతో వారిని అడుగగా వారు రాజా! మేము అంతదూరం వెళ్ళలేము, దానిని త్రవ్వలేము. ఇలాంటి పనులు చేయాలంటే మాకు విసుగు, మీరు ఉచితంగా పోషిస్తాము అంటే అనేక కష్టాలు పడుతు ఇక్కడికి వచ్చాము. మేము అలాంటి పనులు చెయ్యలేము అని గట్టిగా చెప్పారు.

ఆ సోమరుల మాటలు విని వీరే నిజమైన సోమరులుగా గుర్తించి వారికి తన రాజ్యంలో స్థానం కల్పించి వారికి కావలసిన భోగభాగ్యాలు అన్నీ సమకూర్చాడు. అడుగు తీసి అడుగు వేయవలసిన పనిలేదు. విశ్రాంతి తీసుకోవడమే వారి పని. ఇలా కొన్ని రోజులు గడిచింది. వారికి నిద్ర పట్టడం లేదు, ఆకలి వేయడంలేదు. ఏదో పోగొట్టుకున్న వారిలా మనసంతా దిగులుగా ఉంది. వాళ్ళు ఆ బాధ తట్టుకోలేక రాజుగారి దగ్గరకు వచ్చి సలహా అడిగారు. రాజు గారు వారికి ఒక పని అప్పచెప్పి ఈ రోజు ఈ పని చేయండి. రేపు మీకు ఏమనిపించిందో చెప్పమన్నాడు. సరే అని ఆ ఇద్దరు ఆ పనిని అతికష్టం మీద పూర్తి చేశారు. సాయంత్రానికి వారికి బాగా ఆకలివేసింది. నిద్ర బాగ పట్టింది. వాళ్ళు చాలా చలాకీగా, హుషారుగా ఉన్నారు.

అప్పుడు వాళ్ళకు అర్థం అయ్యింది. సోమరితనం వల్ల ఎంత నష్టమో, పని చేస్తే ఎంత సంతోషమో. తమ తప్పును తెలుసుకొని రాజుగారి దగ్గరకు వెళ్ళి క్షమాపణ అడిగారు. ఆ రోజు నుండి కష్టించి పనిచేసి నలుగురిలో గౌరవంగా జీవనం సాగించారు.

**కె. సురేష్ కుమార్, NEH-04**

# "స్నేహం"

మల్లె కన్నా తెల్లనైనది

పాల కన్నా స్వచ్ఛమైనది

సుధ కన్నా మధురమైనది

తేనే కన్నా తీయనైనది

ఆవేదనలో ఆలంబనగా నిలిచేది

ప్రాణం సైతం లెక్క చేయనిది

ప్రతిఫలాన్ని ఆశించనిది

సంతోషాన్ని పంచి ఇచ్చేది

వెలుగు నీడల్లో తోడై నిలిచేది

తనువులు వేరైనా

ప్రాణం ఒకటిగా ఉండేది

మనుష్యులు దూరమైనా

మమతను హృదయంలో నిలుపుకునేది

అమ్మ ప్రేమను సైతం మరిపించేది

ప్రతి మనిషి జీవితంలో మధురమైనది

అదే సృష్టిలో శాశ్వతమైనది. స్నేహం . . . !

పి.హెచ్. నరేష్, NML-47

# "నేర్చుకో .......నేర్చుకో"

పెద్దవాళ్ళను గౌరవించటం

చిన్నవాళ్ళను ప్రేమించటం

తోటివారికి సాయపడటం

నేర్చుకో, ఓ మనిషి నేర్చుకో.

పక్షులను చూసి ప్రేమించటం

చెట్టు చేమలను చూసి సహాయపడటం

కొండకోనలను చూసి ధృడచిత్తాన్ని కలిగి ఉండటం

నేర్చుకో, ఓ మనిషి నేర్చుకో.

భూదేవి వలె ఓర్పువహించటం

సెలయేటి వలె చురుకైన ఆలోచనలను

నింగి వలె స్వచ్ఛమైన మనస్సును

నేర్చుకో, ఓ మనిషి నేర్చుకో.

గాంధీ వలె అహింసను

మదర్ థెరిస్సా వలె శాంతి సహకారాలను

సుభాష్ వలె దేశభక్తిని

నేర్చుకో, ఓ మనిషి నేర్చుకో.

క్లాసులో పాఠాలు శ్రద్ధగా అర్థం చేసుకోవటం

తోటి విద్యార్థులకు తెలియనిది నేర్పించటం

పరీక్షలలో మంచి మార్కులకు కష్టపడటం

నేర్చుకో, ఓ విద్యార్థి నేర్చుకో.

కర్ణుని వలె స్నేహభావాన్ని

ఏకలవ్యుని వలె ఏకాగ్రతను

అర్జునుని వలె గురుభక్తిని

నేర్చుకో, ఓ విద్యార్థి నేర్చుకో.

యస్. మార్క్ సునీల్ రాజు, ASC-07

# పునీత ప్రకృతి

'ఏ ఊరు బాబూ మనదీ', అని ఒకడు, 'బాబూ తమరు కులాసాయేనా?' అని మరొకడు, 'పాపం పిచ్చివాడు' అన్నాడు ఒకడు, 'దయ్యం పట్టిందేమో' అని అన్నాడు వేరొకడు. బెంగుళూరు తీసుకెళదామా? అని ఒకడు అంటే, లేదు లేదు హైదరాబాద్ తీసుకెళదాము! అని అన్నాడు ఇంకొకడు. ఇలా వెటకారంగా ఎవరికి నచ్చినట్లు వారు ఎన్నో మాటలు అన్నారైలెండీ ..... చాలా మంది.

మరికొంతమంది 'తత్త్వవేత్తేమో' అని, 'పునీతుడేమో' అని కూడా అన్నారు. ఇంకొంత మంది, ఇతడు 'పునీత అస్సీసీ ఫ్రాన్సిస్' అని, ఈడెవడో 'ఒక క్రొత్త మనిషిలా వున్నాడురోయ్!' అనీ అన్నారు. ఇంకా మరికొందరు జాలి తలిచారు.

మన దైనందిన జీవితంలో ఎన్నో సమస్యలు ఎదురౌతుంటాయి. వాటిని మన మిత్రులకో, బంధువులకో, మరియు ఆప్తులకో చెప్పుకుంటాము. అప్పటికీ సంతోషం లేకపోతే ఆ బాధలను దేవునికి విన్నవించుకుంటాము. అయితే, ఈ మన సమస్యలని ఇంకా ఎవ్వరితోనైనా పంచుకోగలమా? ఆలోచించండి......!

మనము ఎప్పుడైనా, మనలోని సమస్యలను, బాధలను మనలో ఒక 'మనస్సు' అంటూ ఉందని, దానితో చెప్పుకోవాలని ప్రయత్నించామా? మరియు మన చుట్టు ప్రక్కల వున్న పూల మొక్కలతో, చెట్లతో... పక్షులతో, జంతువులతో... పూలతో, పండ్లతో...సూర్య, చంద్ర, నక్షత్రాదులతో ... పంచుకోవాలన్న ఆలోచనే వచ్చివుండదు. ఒకవేళ ఎవ్వరిలోనైనా ఈ ఆలోచనను చూస్తే ' పిచ్చి ఆలోచనలు - పిచ్చి మనుషులు' అని చులకనగా కొట్టిపడేస్తాం. ఎందుకిలా జరుగుతోంది? ఎందుకంటే మనం మన చుట్టూవున్న ప్రకృతిని ప్రేమించకుండా వాటిని సామాన్య వస్తువులుగానే చూస్తున్నాము తప్ప, మన మిత్రులుగానో, బంధువులుగానో, ఆప్తులుగానో చూడడంలేదు. చూడలేకపోతున్నాము కూడా!

అందువల్లనే నేను అన్ని మాటలు పడవలసివచ్చిందండీ! అయితేనేం... ఆ మాటలు విన్న తరువాత చాలా సంతోషించేవాణ్ణి. ఆ అమాయకులను చూసి మనస్సులో నవ్వుకునే వాణ్ణి. వారు నా మీద జాలి తలచినదాని కంటే ఎక్కువగా 'వారి మీద నాకు జాలి కలిగేది'. కానీ వ్యక్త పరచలేదు. ఎందుకంటే వారు నన్ను నమ్మలేదు... నమ్మరు కనుక. అందువల్ల వాటిని నా మనస్సులోనే పదిలపరచుకున్నాను.

నేను చేసినదేమిటంటే ....దారిలో పోతూవున్నప్పుడు ఎదురైన జంతువులతో, పక్షులతో ఏవేవో సరదాగా మాట్లాడేవాణ్ణి. ఒక చోట పని చేస్తూవున్నప్పుడు, ప్రక్కనే వున్న కొబ్బరి చెట్టుతో, గులాబి పువ్వులతో, బొప్పాయి పండ్లతో, నా చేతిలోని పనిముట్టుతో మంచిగా పని చేయమని మాట్లాడేవాణ్ణి. దిగులుగా వున్నప్పుడు ఆకాశం వైపు చూస్తూ, విహరిస్తూ, సైగలు చేస్తూ సూర్యునితో, రాత్రి వేళ చంద్రునితో, నక్షత్రాలతో వాటి అందాల్ని గూర్చి మాట్లాడేవాణ్ణి. ఒంటరిగా ఏమీ తోచనప్పుడు

నా మనస్సుతో, నన్ను నేను అద్దంలోకి చూసుకొంటూ మాట్లాడేవాణ్ణి. అలాగే ప్రార్ధనలో దేవునితో, పునీతులతో సంభాషించేవాణ్ణి.

ఏం మాట్లాడేవాడివి? అయితే మనుషులతో ఏమీ మాట్లాడేవాడివి కాదా? అని అంటారేమో సుమా! వినండి చెప్తాను. నా సంతోష బాధా సమయాల్లో నాలోని భావాల్ని నా చుట్టుప్రక్కల వున్న ప్రకృతితో వ్యక్తపరిచేవాణ్ణి. అవి నాకు చాలా ఆనందాన్నిచ్చేవి. మనుషులతో పంచుకున్నప్పుడు, కొందరు విన్నారు, జాలి దలచారు. మరికొందరికి కులం అడ్డువచ్చిందో, మతం అడ్డువచ్చిందో; ఆస్తి అడ్డువచ్చిందో, అంతస్తు అడ్డువచ్చిందో గానీ పట్టించుకోలేదు. నాలో బాధ కల్గింది. సాటి మానవునిలో ఇన్ని భేద భావాలా? అన్నట్లుగా తెల్లబోయాను.

ఇంకొందరు ఇవి అందరికి వున్నవేగా అన్నట్లు ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నారు. మన 'మానవజాతి' అని అనిపించుకున్నారు.

ప్రతీ మానవునికీ తన జీవితంలో నవ్వు, ఆనందం, ధైర్యం, శ్రద్ధ మరియు ఆలోచనాశక్తి అనేవి చాలా అవసరం. కానీ దురదృష్టవశాత్తు ఈ నాటి మానవుడు అపరిమిత ఆశలకు బానిసై, వాటి మత్తులో పడిపోయి వాటి నుండి రోజురోజుకు దూరమౌతున్నాడు. మనందరం మన చుట్టుప్రక్కల వున్న ప్రకృతి మిత్రులనుండి వాటన్నింటినీ నేర్చుకోవచ్చు అని అంటే మీరు నమ్మరేమో! కానీ నేను ప్రకృతి నుండి చాలా నేర్చుకున్నానండీ! వినండి:

పిల్లల మ్యావ్... మ్యావ్‌లు, కుక్కల భౌ.. భౌలు, ఆవుల అంబా...అంబాలు, మేకల మే...మేలు, ఉడుతల కీస్...కీస్‌లు ఒక 'కిస్ ఇమ్మన్నట్లుగా దగ్గరికి వచ్చి పారిపోతుంటే చాలా నవ్వుకునేవాణ్ణి. ఇతరులతో చెప్పేవాణ్ణి కూడా.... కోయిల కూ..కూ లు, పావురాళ్ల గూ...గూలు, కోళ్ల కో... కో లు, కాకుల కావ్... కవ్‌లు, చిలుకల కిల... కిల లు వింటూ తెగ ఆనందించేవాణ్ణి. వాటితో కలిసి తిరుగుతూ, వాటితో మాట్లాడాలన్న కోరికలు నాలో కల్గేవి. దోమలు, ఈగలు, చిన్న చిన్న చీమలు మరియు కందిరీగలు చాలా ఎక్కువగా నాలో ఆలోచనల్ని రేపేవి. ఇంకా సున్నితమైన పూల మొక్కలు, గులాబి, చామంతి, బంతి, మల్లి పూలు మరియు మిగుల పండిన జామపండ్లు, బొప్పాయ పండ్లు, సపోటా పండ్లు, అరటి పండ్లు, సీతాఫలాలు, నన్ను, "మేము చాలా సున్నితమైన వారిమి జాగ్రత్త!" అంటూ నాకు జాగ్రత్తను నేర్పాయి. నన్ను నేను అద్దం ముందు నిలబడి చూసుకుంటూ నా అందానికి, ఆనందానికి; మంచిగుణాల్ని, చెడుగుణాల్ని గుర్తుచేసుకుంటూ, మాట్లాడుకుంటూ, ధైర్యం చెప్పుకొని ప్రోత్సహించకుంటూ, అన్నింటికి ఆ దేవునికి కృతజ్ఞతలు చెప్పేవాణ్ణి.

నన్ను 'పునీత అస్సీసీ ఫ్రాన్సిస్' వారు అని పిలిచేవారని చెప్పాను. ఏమిటీ! సంగతీ అని ఆరాతీస్తే తెలిసింది, ఈ పునీతుడు కూడా తన జీవితకాలంలో నాలాగే చెట్లను, పక్షులను, జంతువులను ప్రేమిస్తూ, వాటితో మాట్లాడుతూ, వాటిని తన మిత్రులుగా భావించేవాడట, అందుకని నాకు అ పేరు. ఇంత చిన్న వయస్సులోనే ... అంత పెద్ద పేరా! అని మురిసిపోయేవాణ్ణి. అప్పటి నుండి నేను ఆ పునీతునికి చేరువై వేడుకుంటున్నాను.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు కూడా తను రచించిన 'స్వేచ్ఛాగానము' అనే పాఠంలో ప్రకృతిని ఉద్దేశించి తన భావాల్ని వివరించారు. తన స్వేచ్ఛ కోసం ప్రకృతిలో లీనమౌతానని, తనను ఎవ్వరూ ఆపలేరని, తన ఊహల్ని లెక్కచేయక గేలి చేసేవారిని తాను ఏ మాత్రం లక్ష్యపెట్టక అనన్య సామాన్యమైన మార్గాన్నే అనుసరిస్తానని పలికిన మాటలు నాకు

కొండంత బలాన్ని యిచ్చాయి. నన్ను చూసి వెటకారంగా మాట్లాడిన వారు, తప్పుగా అర్థం చేసుకున్నవారు, అసహ్యించుకున్నవారిని చూసి అధైర్య పడక "నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు?" అన్న కృష్ణశాస్త్రిగారు లాగా ముందుకు సాగిపోయాను.

అయితే కృష్ణశాస్త్రి గారికి లాగే నేను కూడా చాలా అడ్డంకులను ఎదుర్కోవలసి వచ్చింది. అయినా నేను వెనుకాడలేదు. నేను జన్మించినప్పటి నుండీ నా నుండి ఏమీ ఆశించకుండా, నాకు తెలియకుండానే, నాకు ఎన్నో సేవలు చేసిన, చేస్తూ వున్న ... చేయబోతున్న నా ప్రకృతి మిత్రులే నా నిజమైన స్నేహితులు, బంధవులు. ఈ సత్యాన్ని మానవులమైన మనందరము గ్రహించి ప్రకృతిని కేవలం ఒక సామాన్య మైనదిగా కాకుండా ప్రాణ స్నేహితునిగా తలచి, ప్రేమించాలి. ఈ కారణంగా నన్ను నా సొంతవారు, నా యింటి నుండి వెలేశారు. కానీ బాధపడక వారిపై జాలి పడుతూ, నా ప్రకృతి మిత్రులు వుండగా నాకేం భయం అని, వారు నన్ను చూస్తారు, చేరదీస్తారు అన్న నమ్మకంతో, సంతోషంతో బయటికి వచ్చాను.

ఇప్పుడు నేను పూర్తి స్వేచ్ఛతో, ఎక్కువ సంతోషంతో నా ప్రకృతి మిత్రులతో సాగిపోతున్నాను.

**జి. రాజ్ కుమార్** AGH-1

# భరతమాత



సస్యశ్యామల దీపికవో, కళాకృతుల జన్మ నిధివో
వేదవ్యాసుని గన్న పుణ్యమూర్తివో
వేమనాది నీతి కోవిదుల మాతృదేవతవో
ఖ్యాతినొందిన సుసాంస్కృతీ విరిదివ్వెవో
వందనం వందనం మమ్ము గన్న మా భరత మాత
శుభాభి వందనం . . . . .
సుందర ప్రకృతి అందాల కొలనువో
కవుల కవిత శృతుల మేళవింపువో
పుణ్యనదీ జలాల సంగమ స్థలివో
పసిడి వన్నెలు అద్దే శాంతి కపోతానివో
ఓనా భరతమాతా నీకు శుభాభి వందనం.

**జి. సత్యనారాయణ రెడ్డి,** NP - 40

# కాలేజి - ఫేజి



కాలేజీ ఆగష్టు నుండి
కానీ వెళ్తాడు అక్టోబరు నుండి

బయలు దేరతాడు కాలేజీకని, ఇంటివద్ద
కానీ హాజరవుతాడు సినిమాహాలు గేటువద్ద

బోర్డుపై లెక్చరర్స్ చేస్తారు లెక్కలు
కానీ వీడు చూస్తాడు దిక్కులు
పరీక్ష పేపరు చూస్తే కనిపిస్తాయి చుక్కలు

అది చూసి లెక్చరర్ మ్రోగిస్తాడు ప్రశ్నల మోత
జవాబు చెప్పలేక పడుతుంది వీడి నోటికి మూత

పెంచుకుంటాడు సినిమాపై మోజు
పట్టిస్తాడు పుస్తకాలకు బూజు

చూసుకుంటూ శ్రద్ధగా దువ్వుతాడు క్రాపు
కాని గీస్తాడు అశ్రద్ధ గ్రాపు

చేస్తాడు మార్చిలో నైటౌటు
కానీ పరీక్షల్లో వీడిపనౌటు

క్లాసులో ఉండదు ఎన్నడూ వీడి నెంబరు
న్యూస్ పేపర్లో ఉండదు వీడి నెంబరు
చివరకు అవుతాడు రౌడీలలో మెంబరు

పి.హెచ్. ధన్‌రాజ్ రెడ్డి, NP - 42

# "జ్ఞానయజ్ఞం"

డా॥ వీరంరెడ్డి గోపాలరెడ్డి, లెక్చరర్, తెలుగుశాఖ

యజ్ఞ యాగాది క్రతువులు లోకకళ్యాణం కోసం, విశ్వ శ్రేయస్సు కోసం నిర్దేశించబడినవి. అందులో జ్ఞానం ఒక యజ్ఞం లాంటిది. ఈ యజ్ఞ నిర్వహణ సర్వజనీన, సాంఘిక కర్మకాండ. నిర్విఘ్నంగా ఈ కర్మకాండను నిర్వహించం చాలా వ్యయ ప్రయాసలతో కూడకొని ఉంటుంది. అమృతంకోసం కష్టాలను సహించి దేవతలు అమరులు అయినారు. జ్ఞానామృతం కోసం తపించేవాళ్ళకు ఖర్చులెక్కువే, కష్టాలు ఎక్కువే. జ్ఞానామృత సేవనమే మానవుణ్ణి మాధవునిగా తీర్చిదిద్దే ఏకైక సాధనం.

జ్ఞాన సముపార్జన నాలుగు ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి తల్లిదండ్రులు, గురువులు, శిష్యులు, ప్రకృతి. తల్లిదండ్రులు జ్ఞానులయితే పిల్లల పెంపకంలో శ్రద్ధ కనబరుస్తారు. చిన్న తనంలోనే జ్ఞానమార్గాలను వాళ్ళచేత దర్శింపచేస్తారు. నిజమైన జ్ఞానాన్ని వాళ్ళకు చవిచూపిస్తారు. జ్ఞానరుచులను గ్రహించిన పిల్లలకు జ్ఞానం పొందడం సరదాగా ఆడే ఆట వంటిది. తల్లిదండ్రులు ఆది గురువులు. మొక్క వంగితే మాను వంగుతుంది. పిల్లల పెంపకం పట్ల కఠోర నిర్ణయాలు తీసుకోవాలి. క్రమశిక్షణలో కూడిన ప్రవర్తనను అందించాలి. సమాజం పట్ల బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దాలి. ఈ కోవలో ఆలోచించే అమ్మా నాన్నలకి నమస్సులు సమర్పించవచ్చు.

హెచ్చరిక ఏంటంటే తల్లిదండ్రులారా ! మీ అమ్మాయి లేదా అబ్బాయి ఉత్తమ వ్యక్తులు కావాలనుకొన్నారా! ముందు మీరు ఉత్తమంగా జీవించడం నేర్చుకోండి. వాళ్ళ సుఖాల కోసం మీరు ఎన్నో సుఖాలను త్యాగం చెయ్యాలి. పండితపుత్ర న్యాయంలాంటి సంబంధాలు ఉండరాదు. లోకం చేత కొనియాడబడే సంతానం నేరుగా కలుగదు. గారాబాన్ని ప్రక్కన బెట్టిండి. సామాజిక ధర్మాన్ని త్రికరణశుద్ధిగా నేర్పండి. సమస్త జ్ఞానాన్ని కేవలం తల్లిదండ్రులొక్కరే నేర్పించలేరు. వాళ్ళు నేర్పవలసింది 1/4 వంతు మాత్రమే చాలు. తదుపరి జ్ఞాన భాగాన్ని గురువులు స్వీకరిస్తారు. గొప్ప గురువులను వెతికి అక్కడికి చేర్చండి.

గురువుకి మూడు అద్భుత శక్తులుంటాయి. వీటి కలయిక వల్ల ఏర్పడిన నాలుగవ శక్తి నుంచే విద్యార్థులు సదా కాపాడబడుతుంటారు. త్రిమూర్తులకు కోపం వస్తే గురువులను ఆశ్రయించమని చెపుతారు. గురువుకే కోపం వస్తే లోకంలో రక్షించగలవాళ్ళెవరూ లేరు. ఉత్తమ గురువులు శపించగలరు. శాపగ్రస్థ జీవితాలను అనుగ్రహించగలరు. గురువు గ్రుడ్డివాడు అయితే కొన్నివేల మందిని గ్రుడ్డివాళ్ళను తయారుచేస్తాడు. గురువు ఉదయించే సూర్యుడు అయితే కొన్నివేల మంది సూర్యులనే తయారుచేస్తాడు. ఒక్క సూర్యుడుచాలు లోకానికంతటికి వెలుగుపంచడానికి. ఒక్క విద్యార్థిచాలు పురుషోత్తముడని పిలిపించకోవడానికి. గొప్ప గురువులకి గొప్ప శిష్యులు దొరకటం అదృష్టం. "గురువు వల్ల మాత్రమే నేను ఇంతటి గొప్పవాణ్ణి అయినాను"- అని శిష్యుడంటే "కాదు కాదు శిష్యుని వల్ల నేను ధన్యుణ్ణి అయినాను"- అని గురువు అంటాడు. అంతటి శిష్యుణ్ణి భగవంతుడు తనకోసం సృజించినందుకు గురువు మహదానందాన్ని పొందుతాడు

ఇక్కడ ఎవరు గొప్ప అన్నది తేలని ప్రశ్న. విప్పలేని చిక్కుముడి. జ్ఞానార్జనకోసం గురువుశిష్యులు చేసే పోరాటంలో తొలి, తుది విజయం ఎప్పుడు గురువుకే దక్కుతుంది. ఎంత నేర్చినా గురువు ఒకరికి శిష్యుడే. ఎంత నేర్చినా శిష్యుని వెనుక గురువే ఉంటాడు.

జ్ఞాన సముపార్జనలో గురువు పాత్ర ఎంత అన్నది కొలమానం ఉండదు. జ్ఞానం గురువు మఖత: పొందాలన్నది ప్రాకృతిక సూత్రం. గురువులు ఎలాంటి వారైనా పర్వాలేదు. వాళ్ళ పట్ల ఉండే గురుత్వాన్ని బట్టి మాత్రమే జ్ఞానం అబ్బుతుంది. ఏకలవ్యుని సంఘటన ద్వారా మనకీ సంగతి తెలుస్తుంది. ఆ జగన్నాటక సూత్రధారి కూడా సాందీపుడు అనే గురువు వద్ద విద్యనేర్చుకొన్నానని లోకానికి తెలిపారు. సాందీపుడేంటి, మహా విష్ణువుకు విద్యనేర్పడం కాదని లోకానికి తెలిపినట్లు మనం భావించవలసి ఉంది.

తల్లిదండ్రులు గొప్పవారే. కారణం వారు మానవజన్మను ప్రసాదించారు. ఈ ఒక్కటి చాలు ఎన్ని జన్మలెత్తినా వారి ఋణం తీర్చుకోలేమని చెప్పడానికి. అలాగే ఎలాంటి గురువు అయినా గురువు గురువే. వాళ్ళెప్పుడూ గొప్పవారే. కారణం జ్ఞాన సముపార్జనకు వాళ్ళే ఆధారం, ఆకారం. సమస్త లోకాలను జయించి గురువు పాదాక్రాంతం చేసినా ఆ ఋణం తీరదు. నా గురువు గొప్పవాడు, అని శిష్యుడు భావిస్తేచాలు ప్రకృతే గురువుకు జ్ఞానాన్ని నేర్పి పంపిస్తుంది. ఎంత నేర్పినా గురువు జ్ఞానంలో 1/4 వంతు వాడే. మిగిలిన భాగం విద్యార్థుల స్వయంకృషికి చెందుతుంది. జ్ఞాన సముపార్జనలో నిజమైన ఋత్విక్కులు విద్యార్థినీ విద్యార్థులే. యజ్ఞఫలభోక్తలు, మరో జ్ఞాన యజ్ఞ నిర్వహణ సమర్థులు. పొందిన జ్ఞానం జీవితానికి, బాగా ఆలోచించడానికి సరిపోయేటట్లుగా ఉండాలి. పుస్తకంలో ఉన్నదొకటి లోకంలో జరుగాతున్నది మరొకటిగా ఉండకూడదు. నేర్చిన జ్ఞానం, చెప్పేదొకటి చేసేది మరొకటిగా ఉండరాదు. రెండు ఒక్కటే అవ్వాలి. అప్పుడే తరాల మధ్య అంతరాలుండవు. జీవితం సుఖమయం అవుతుంది. విద్యార్థినీ విద్యార్థులారా! బాగా ఆలోచించండి. వినయ, విధేయత, సంస్కారం, మొ॥ గుణాలలోనే జ్ఞానాన్ని నేర్వండి. నేర్చిన జ్ఞానాన్ని సమాజానికి అనువర్తితం చేయండి. సామాజిక వ్యతిరేకధోరణులను అధ్యయనం చేయండి. జీవితం పూల పాన్పు గాదు. ముళ్ళకిరీటం వంటిది. కష్టపడ్డ వాడిదే జీవినం.

మీరు అనుకొంటే మారగలరు. లోకాన్ని మార్చగలరు. ఇప్పటికే ఆలస్యం అయిపోయింది. జాగుచేస్తే మరింత భారం పెరుగుతుంది. అలసత్వాన్ని వీడి, అశ్రద్ధను దూరం చేసి నవసమాజన్ని నిర్మించండి. మీ వెనుక మేం ఉంటాం. శక్తి మీది యుక్తి మాది. ప్రయత్నం మీది ప్రణాళికలు మావి. గురుశిష్యులు లోకానికి ఆదర్శం కావాలి. ఇప్పటికే మీరు మేము ఎంతో పోగొట్టుకున్నాం. మీ ఊహా లోకాన్ని మేం నిజం చేస్తాం. కలల ప్రపంచాన్ని వదిలి కల్లోలిత ప్రపంచాన్ని సంస్కరించండి. జ్ఞానులు మీరు. మీరు ఏమైనా చేయగలరు. స్వయంకృషితో మీరు సాధించిన జ్ఞానం 1/4 వంతు మాత్రమే ఉంటుంది. మిగిలినది అందరికి అవకాశమిచ్చే ప్రకృతికి చెందుతుంది.

జ్ఞాన సముపార్జనలో ప్రకృతి ప్రమేయం గొప్పది. జ్ఞానానికి ప్రకృతే ఆది అంత్య గురువు. కోట్ల గ్రంథాలలో ఉండే జ్ఞానం ప్రకృతి లోనిదే. మనిషి ప్రకృతిని తదేకంగా చూస్తూ ఆలోచిస్తున్నప్పుడు కలిగిన భావపరంపరలే గురువులు, శిష్యులు, గ్రంధాలు, దైవాలు, విన్నది, అన్నది, కన్నది, చేసినది అంతా ప్రకృతిలోనిదే. ప్రకృతి నుంచి నేర్చుకొని తిరిగి ప్రకృతికే సమర్పించబడేదే. కుక్కపిల్ల, అగ్గిపుల్లలో అర్థంచేసుకోవలసినది చాలా ఉంటుందని శ్రీ శ్రీ మాట. ప్రకృతి గురువుగా మారి జీవిత పాఠాలు నేర్పుతుంది. ఈ జీవితపు అనుభవ పాఠలే ప్రచండశక్తిని ప్రసాదిస్తాయి. ఈ శక్తులే లోకాన్ని స్వర్గధామం చేస్తాయి. వసుదైక కుటుంబంగా జీవింపచేస్తాయి.

# అ-ఆ ......ల సత్యాలు

అన్నిటికన్నా తీయనైనది అమ్మ ప్రేమ పిలుపు
ఆనందాన్ని ఇచ్చేది అందమైన వలపు
ఇంటికి వన్నెనిచ్చేది పసుపు పచ్చటి తలుపు
ఈ ప్రపంచాన్ని లేపేది దేవుడి మేలుకొలుపు
ఉత్సాహాన్ని ఇచ్చేది ఉన్నతమైన గెలుపు
ఊయలలో చిన్నారి బోసినవ్వుల మెరుపు
ఋతువులెన్ని మారినా రైతన్నకుండదు అలుపు
ౠటు తప్పి పయనించే చేతులకు కట్టుపలుపు
ఎక్కడైన ఎన్నడైన మంచిమాట నిలుపు
ఏరు దాటి తెప్ప తగలేసే బుద్ధిని నలుపు
ఐకమత్యంతో మెలిగి దానవత్వాన్ని చెరుపు
ఒంటరిగా ఉన్నా కూడా ఆత్మవిశ్వాసాన్ని నిలుపు
ఓర్పు - సహనంతో చేయవద్దు పొదుపు
ఔన్నత్యాన్ని చూపావంటే నీపేరుకుండదు నలుపు
అందరితో మంచిగుంటే నీ భవిష్యత్తే తెలుపు
అః కాదు కూడదు అన్నావంటే నీకు దిక్కునీ ఇలవేలుపు

ఎన్. జాన్ విజయ్ కుమార్, TA-22

# చీకటి

సూర్యుడు ఉదయించాడు
మసక చీకటి కనుమరుగైపోయింది
హృదయ సవ్వడి అలలా లేచింది
నడి సముద్రాన నావ దరి చేరనన్నది,
వీచే చిరుగాలి పెనుగాలిగా మారింది
ఆకాశపక్షులు గూటికి చేరనన్నవి
కోయిల తన గానం ఆపనన్నది
ఆకాశ తెర తెరచుకోనేలేదు
నీలమేఘాలు కారుమేఘాలైనాయి
కన్నీటి భాష్పాలు నదులై పారాయి
వికసించే హృదయాన్ని కత్తిదూసింది
మృత్యుదేవత స్వాగతం పలికింది
అమరజీవులు, త్యాగమూర్తులు, ధైర్యశాలులు
నవజీవన జ్యోతులు ఆరిపోయినవి.

బర్రె జగన్ మోహన్ NZ-1




పేదరికమనే బండిలో
దారిద్ర్యమనే బాటపై
బ్రతుకు యాత్రలో పయనిస్తూ
ఆకలి అనే రొంపిలో దిగజారిన బ్రతుకు
బండి!

గంజి అనే ఇంధనంతో
జోరుగా సాగే జీవయాత్రలో!
పెళ్ళి అనే ట్రాఫిక్ వద్ద
భార్య బిడ్డలు అనే స్క్వాడ్‌లతో
కొట్టుమిట్టాడుతున్న వేళ !

కూలి అనే ఆఫీసులో
ఉద్యోగానికై ఉద్యమాలు
నిరాక్షరాస్యులైన నిరుద్యోగులు!
భాదలతో నిట్టూర్పులు
ఓర్వారాని ఓదార్పులు!

గుడిసెనే ఒక ఇండస్ట్రీగా
పిల్లలే పెట్టుబడిగా
ఆ పిల్లలే శ్రామికులుగా
భాద్యత లేని బ్రతుకులో జీవంలేని పక్షి వలె
దారిద్ర్య రేఖపై వ్రేలాడే
తనమునకలైసాగే జీవితం!

అదే బ్రతుకు బండి
పూట గడవని ఆశలనుండి
బైట పడే దెప్పుడీ తిప్పలనుండి!

ఎ.నాగేశ్వరరావ్, NET - 11.

## మహాత్మా! మళ్ళీ పుట్టకు!!

ఏ నుదుటి పై ఉంది కులం?
ఏ మోము పై ఉంది మతం??
ఎవరిది లేదు ఎర్రగా రక్తం?
ఎవరిది కాదు జన్మ పవిత్రం??
ఆనాడు గాడ్సే ఒక్క తూటాతో పేల్చాడు.......
అంటరాని తనం పాటించే ప్రతి ఒక్కడూ.......
ఓ గాడ్సే !
అందుకే.... ప్రతి నిముషం.....
నీలో..... ఎన్నెన్ని తూటాలో !!
నాడు చనిపోయింది కేవలం..........నీదేహం!
నేడు చనిపోతుంది...... మహాత్మా ......... నీ ఆత్మ!!
నువ్వు అంటరానివాడివని
నిన్నే వెలి వేస్తారు.........ఈ సారి
అందుకే..... ఓ......మహాత్మా
మళ్ళీ పుట్టకు........ మరోసారి !!
అందుకే...... అందుకే.........
ప్రతి మనిషీ కావాలి........ ఓ గాంధీ!
ప్రతి హృదయం పలకాలి
శాంతికి.........నాంది!!

**జి. తిరపతిరెడ్డి, NZ.17**




# గణితం-గమ్మత్తు

**బ్రాహ్మణులు-దొంగలు**

ఒక రోజు బ్రాహ్మణులు పదిహేనుమంది, దొంగలు పదిహేనుమంది కలసి అడవిలో ప్రయాణిస్తుండగా హఠాత్తుగా ఒక నరభక్షకుడు ప్రత్యక్షమై తనకు ఆకలిగా ఉందని పదిహేను మంది నరులు ఆహారంగా కావాలన్నాడు. దానికి బ్రాహ్మణులు సరే మేము (30) మందిమి ఉన్నాము. అంతా కలసి నిలబడతాము, నీకు తొమ్మిదవ సంఖ్య ఇష్టం కాబట్టి మాతో అనగా బ్రాహ్మణులతో మొదలుపెట్టి ప్రతి తొమ్మిదవ వ్యక్తిని మ్రింగి వేయమని అన్నారు. అందురు కలసి గుంపుగా నిలబడ్డారు.

ఆ విధంగా ఆ నరభక్షకుడు వరుసగా బ్రాహ్మణులతో మొదట లెక్కిస్తూ ప్రతి తొమ్మిదవ వానిని మ్రింగి వేస్తూ అలా పదిహేను మందిని మ్రింగేశాడు.

గమ్మత్తు ఏమిటంటే దొంగలు పదిహేనుమంది మాత్రమే ఆహారంగా చంపబడ్డారు. బ్రాహ్మణులు పదిహేను మంది క్షేమంగా వెళ్ళారట.

దొంగల భుజబలం కన్నా, బ్రాహ్మణుల బుద్ధి బలం మిన్న. వారు నిలబడిన తీరు తెలివిగా నిలబడ్డారు కనుక రక్షింపబడ్డారు. వారు వరుసలోనిలబడిన తీరు ఎట్టిదో చెప్పగలరా......................?

## నిలచిన తీరు:-

| | |
|---|---|
| బ్రాహ్మణులు నలుగురు | పరహింసకులు ఐదుగురు |
| విప్రులు రెండు | దొంగ ఒకడు |
| దివిజులు ముగ్గురు | స్థిరమున ఒకదొంగ |
| ధరణీసుడొక్కడు | దొంగలిరువురు |
| విప్రులు ఇద్దరు | దొంగలు ముగ్గురు |
| బ్రాహ్మణుడొక్కడు | బంట్లురెండు |
| అగ్రజీవులురెండు | ఒక దొంగ |

**వారునిలిచిన తీరుపటం**

వివరణ:- పటంలో 30 మందిలో 15 మంది దొంగలు చంపబడతారు. బ్రాహ్మణుని నుండి మొదలుపెట్టి వరుసగా తొమ్మిదో వానిని చంపాడు.

* చంపబడిన వానిని మరల లెక్కించరాదు.
* ఒకసారి చంపబడిన తరువాత లెక్కలోకి తీసుకోరాదు.
* ఆవిధంగా చనిపోయిన వారిని లెక్కలోకితీసుకోకుండా తరువాత లెక్కిస్తూ పోతే చివరికి 15 మంది దొంగలు చంపబడతారు.

పి. క్రాంతి కుమార్, TA-56

## అనుభూతి

అందరాని కొమ్మకు అంతులేని పుష్పాలెన్నో
మరపురాని స్నేహంలో మధురవూసులెన్నో
నీలిమబ్బు చాటున అందమైన తారలెన్నో
మురిపించే మువ్వల సవ్వడిలో
కనువిందుచేసే నాట్యాలెన్నో.
మంచుకురిసే వేళలో
తనివి తీరని భావాలెన్నో

పి. క్రాంతి కుమార్, TA-56

## లొయోలావనం

మేము - నేటి లొయోల "విద్యార్థులం"
రేపటి కాబోయే దేశ "పౌరులం"
భావి తరానికి బంగారు "బాటలం"
ప్రగతి పథానికి ప్రజా "నాయకులం"
క్రమ శిక్షణే ధ్యేయమనుకున్న "బుద్ధిమంతులం"
శ్రమంటే రుచి తెలిసిన "కష్టజీవులం"
దేశానికి దోహదపడే భరతమాత "బిడ్డలం"
ఈ లొయోలా విద్యావనంలో వికశిస్తున్న "పరిమళాల పువ్వులం"

వై. చంటి, RH-26

# అక్షర విన్యాసం

నానానీ ! నా నూనె నా నూనే నీ నూనె నీ నూనే. నా నూనె, నీనూనె నానూనేనని, నేను నిన్న నిన్నన్నానా? నానూనె నీ నూనె నా నూనేనని, నేను నిన్నన్నానని, నిన్ననే నీనాన్న నా నాన్న ననెను.

వివరణ:- నాని, కిట్టూ అనే ఇద్దరు పిల్లలు నిన్న నూనె కొనుకొచ్చారు. అక్కడ ఒక చిన్న కొట్లాట జరిగింది. దానిని కిట్టూ అనే అబ్బాయి ఈ విధంగా చెప్పుతున్నాడు. "ఒరే నాని! నీ నూనె, నీ నూనే నాది నాకే. మరి నీనూనె నా నూనె రెండూ నావేనని నేను నిన్న నిన్ను అన్నానా? మరి నేను అన్నానని నీవు మీనాన్నతో చెప్తే మీనాన్న మా నాన్నతో చెప్పాడు' ' - అని దానర్థం.

కాకీక కాకికే కేకీక కేకికే
కాకీక కాకికి కేకీక కేకికి కాక
కాకీక కేకికి కేకీక కాకికా కాక
ఢక్కకా...............కైకా?

కేకి అంటే ఆడ నెమలి. ఓ కైక అనే అమ్మాయి. కాకికి ఉండే ఈక కాకికే ఉంటుంది. నెమలికి ఉండే ఈక నెమలికే ఉంటుంది. అంతే కాని దాని ఈక దీనికి దీని ఈక దానికి లేకపోతే కుక్కకు ఉంటాయా............? అని దానర్థం.

కె. బాపూరామ్, TMY-44

# నేనెవరో తెలుసా!

ప్రాణానికి ప్రాణం
నా స్నేహ శీలం
అపకారమునకుపకారం
నా ప్రతీకారం
నమస్కారమునకు ప్రతినమస్కారం
నా సంస్కారం
అజ్ఞానులను సుజ్ఞానులుగా చేయుటకే
నా విజ్ఞానం
సువిశాల నా హృదయం
శాంతి సహనాలకునిలయం
ఏకత్వంలో భిన్నత్వం
కానిది నాతత్వం
భిన్నత్వంలో ఏకత్వం
అదియే నా దృక్పధం
సౌభ్రాతృత్వం సమభావం
సామరస్యం నాఅభిమతం
సమసమాజ స్థాపనం నా
చిరకాల పుటాశయం
సర్వమానవ కళ్యాణం
అనుదిన పారాయణం
భారత నరుని నేను
భారత ప్రగతి నా ధ్యేయం

కె. సుబ్బు RH-84

 ప్రతిఫలాన్ని ఆశించనప్పుడే నిజమైన ప్రేమ ప్రారంభమౌతుంది.

# తల్లిదండ్రుల ఋణాను బంధం

P.ండం రూపంలో ఉన్న మనల్ని పిడుగులుగా తయారు చేసిన తల్లిదండ్రులకు హృదయ పూర్వక పాదాభివందనములు.

A.మ్మ మనల్ని నవమాసాలు మోసి. కని, పెంచి మన ఆలన పాలన చూస్తూ ఉంటుంది.

R.వ్వంత జ్ఞానం లేని మనల్ని జ్ఞాన దీపికలో నడిపించి తన ఒడిలో ఓనమాలు నేర్పించేది అమ్మ.

E.ంటి భారాన్ని మొత్తం తండ్రి స్వీకరించి తన రక్తాన్ని చెమట రూపంలోకి మార్చుకొని కుటుంబ భారాన్ని మోస్తూ మనకి కావలసిన అవసరాలన్నీ ఏలోటు రాకుండ తీరుస్తాడు.

N.న్నటికి వాళ్ళ ఋణం తీర్చుకోలేము. అలాంటి వారు మనకి అపురూపమైన ఆకారంతో కనిపించే ప్రత్యక్ష దైవాలు, మనకు నడక నేర్పేది తండ్రి.

T.న గుండెలను రహదారిగా మార్చుకుని మన పాదాలను తన గుండెల పై మోస్తూ చక్కని నడవడిక నేర్పిస్తాడు.

S.ంపద ఉన్న, లేకపోయిన మనం ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఎంతో శ్రమించి మనల్ని పోషిస్తారు. వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడితే చాలని శ్రమిస్తూ, పూల బాటను వేస్తారు. అలాంటి మహనీయులైన తల్లిదండ్రులకు పాదాభివందనములు.

డి. సుధీర్ కుమార్, TH-47

## కర్తవ్యం

భావి భారత పౌరులారా! భారత భాగ్యవిధాత లారా!
భావి భారతం మనదేనంటూ బాధ్యత లెరిగి మెలుగుదాం!
పౌరుషానికి ప్రాణాలమై, సాహసానికి ఊపిరియై
మానవత్వానికి మారు రూపులమై, దేశ ఐక్యతకు కృషిచేద్దాం
కులాన్ని కూలద్రోసి, అన్యాయాన్ని అణచివేసి
మనదంతా "మనుష్య కులం" అంటూ సమసమాజ స్థాపన గావిద్దాం
తోటి మనిషిని మనిషిగా గుర్తిద్దాం.

M. Mariyadas, M.Sc
Lecturer in Mathematics
Andhra Loyola College, VIJAYAWADA

తాటికొండ శ్రీనివాసు, TMY-54

# అంకెల గారడి

| | | | | |
|---|---|---|---|---|
| 1 | 2 | 4 | 8 | 16 |
| 3 | 3 | 5 | 9 | 17 |
| 5 | 6 | 6 | 10 | 18 |
| 7 | 7 | 7 | 11 | 19 |
| 9 | 10 | 12 | 12 | 20 |
| 11 | 11 | 13 | 13 | 21 |
| 13 | 14 | 14 | 14 | 22 |
| 15 | 15 | 15 | 15 | 23 |
| 17 | 18 | 20 | 24 | 24 |
| 19 | 19 | 21 | 25 | 25 |
| 21 | 22 | 22 | 26 | 26 |
| 23 | 23 | 23 | 27 | 27 |
| 25 | 26 | 28 | 28 | 28 |
| 27 | 27 | 29 | 29 | 29 |
| 29 | 30 | 30 | 30 | 30 |
| 31 | 31 | 31 | 31 | 31 |

1 నుండి 31 గల సంఖ్యలలో ఏదేని ఒక సంఖ్యను కోరుకొండి. మీరు కోరుకున్న ఆ సంఖ్య పై పట్టికలో ఏయే వరుసలలో ఉన్నదో చెప్పండి. ఇపుడు మీరు కోరుకున్న సంఖ్యను చెప్పవచ్చు.

ఉదా:- మీరు కోరుకున్న సంఖ్య పై పట్టికలో 2,4,5 వరుసలలో ఉందనుకోండి. ఆ వరుసలలో తలమీద ఉన్న అంకెలను మొత్తం కూడండి. ఇపుడు మీరు కోరుకున్న సంఖ్య 26.

ఇలా ఏ సంఖ్యసయినా కనుగొనవచ్చు.

ఎస్. కొండారెడ్డి, RM - 63

# స్నేహం

ఎక్కడెక్కడినుండో వస్తారు
వెంటనే కలసిపోతారు ఇరువురు
వారిని విడదీయలేరు ఎవరూ
సాటిరానిదిరా 'స్నేహం'
ఎదురులేనిదిరా 'స్నేహం'
మధురాను భూతిరా 'స్నేహం'
మదినుండి చెరుపలేనిదిరా 'స్నేహం'
అంతస్థులు లేవురా స్నేహనికి
కులం లేదు మతం లేదురా స్నేహనికి
ఆపదలో ఆదుకుంటాడు స్నేహితుడు
కొట్టినా బాధపడడు
తిట్టినా భరిస్తాడు
ఓర్పుతో సహిస్తాడు
స్నేహానికి మించిన శక్తిలేదు
స్నేహం లేక ముక్తిలేదు
జీవితాంతం నిలిచి ఉంటుంది రా నిజమైన
స్నేహం.

పి.హెచ్. రామకృష్ణ, RMY - 10

# కన్నీటి గులాబి

వికసించింది తెల్ల గులాబి సంతోషంగా.....
గుభాళించే సౌరభాలు వెదజల్లింది పరవశంగా....
ఈ లోకమే అందాల హరివిల్లని....
ఆనందాల నిలయమని భ్రమపడింది.....
తను భ్రమలోంచి బయట పడేలోపే...
ఈ లోకం ఒక కుటిల నిలయమని....
మనిషి హృదయం విష భాండమని....
గ్రహించేలోపే....
కసికసిగా నలిగింది కసాయి చేతుల్లో
మిగిలింది వాడిన కాడ, కన్నీటితో...
క్రింద పడిన రేకులను చూస్తు...
జాలి జాలిగా కన్నీరు కారుస్తూ......!!

ఎమ్. కిరణ్‌బాబు, TM - 21

# నా వంతు కృషి

ఓజోను పొర చీలుతున్న వేళ
ఆకాశమంతా ఆమ్ల ఖజానా నిండుతున్న వేళ
విశ్వమంతా విషవాయువులు విస్తరిస్తున్న వేళ
భూమంతా కాంక్రీటు దిబ్బగా మారుతున్న వేళ
భూసంపదను దోచుకొని భూకంపాలు సృష్టిస్తున్న వేళ
చెట్లన్నీ నరికేసి స్వార్థంతో కాల్చేస్తున్న వేళ
ప్రకృతినంతా వికృతిగా మారుస్తున్న వేళ
నావంతు కృషి చేస్తున్నానీ వేళ
ఆ వికృతి నంతా ప్రకృతిగా మార్చడానికీ వేళ.

ఎస్. ఎస్. శ్రీకాంత్, RB - 17

# తిరోగమనము

విద్యారంగంలో చీకట్లు ముసురుతున్నాయ్
చదువుల తల్లి కళ్లలో
నీళ్ళు సుడులు సుడులుగా తిరుగుతున్నాయ్
పాపం పసిడి మొగ్గలు ఎటూ తేల్చుకోలేక
విద్యాసంస్థలు పెడుతున్న
భయంకరమైన శిక్షలను
భరించలేక రాలిపోతున్నాయ్
ఎంసెట్ కర్మాగారంలోపడి
విద్యాసుమాలు నలిగి పోతున్నాయ్.
పరిమళ గుభాళింపులు తగ్గిపోతున్నాయ్
పుస్తకాల విజ్ఞానాన్నంతా
పిండి పిండిగా, నుజ్జు నుజ్జుగా చేసి
గుప్పెడు మెదడులో నింపి అమాయక
విద్యార్థుల పాలిట మృత్యు పాశాలుగా
మారుతున్నాయ్.

ఇది విద్యారంగానికి దిగదుడుపు తనం
ఇది విద్యారంగ తిరోగమనానికి నిదర్శనం

గోకా అనిల్‌కుమార్, TCP -17

• • • • • • • • • • • • • •

# వరకట్నమా........!!!



ఇవ్వకండి ఇవ్వకండి కట్నమడిగే చనువును
వేల వేల వరకట్నాలను యిచ్చి
కొని తెచ్చుకోకండి ఉరి తాడును
లక్షల లక్షల లాంఛనాలిచ్చి
కొని తెచ్చుకోకండి కిరోసిన్ చావులను
అడిగారని ఇవ్వక తప్పదని వరకట్నమిస్తే
చివరకు మిగిలేది అప్పుల లిస్టులు కుమార్తె కష్టాలు
అందుకే రండి రండి కట్టలు తెంచుకుని
భయం అనే బంధాన్ని విడిచిపెట్టి
మేలుకోండి మేలుకోండి ఈ వరకట్నపు
మూఢాంధకారపు గాఢ నిద్ర నుంచి
కట్నమడిగితే కటకటాలు చూపండి.
లాంఛనాలడిగితే లెంపకాయలివ్వండి.
రానివ్వండి రానివ్వండి వరకట్నమడిగే
మొనగాడెవ్వడో మనమూ చూద్దాం!

సునీల్ కుమార్, RB-5

# నవ్వుకుందాం.......రా.......!

1. సుబ్బారావు : ఒరేయ్ రామారావ్ ఈ రోజు మా ఇంటికి ఒక డజను మంది బంధువులు వచ్చారు. మీ ఆవిడను మా ఇంట్లో వంట చేయటానికి పంపిస్తావా?

రామారావు : ఏం? మీ ఆవిడకు వంట రాదా?

సుబ్బారావు : రాదని కాదు. మీ ఆవిడ చేసిన వంట తినేగా, మీ ఇంటికి వచ్చిన చుట్టాలు పారిపోయారు. నేను అలాగే చేద్దామని.

రామారావు : ఆ..........?

2. (చెకింగు ఆఫీసరు మండిపడుతూవచ్చి,)

ఆఫీసరు : ఇక్కడ నువ్వు ఎప్పట్నుంచి పని చేస్తున్నావు ?

రమ్య : మీరు రావటం మెట్ల వద్ద చూచినప్పట్నుంచి సార్?

ఆఫీసరు : ఆ..........?

3 సుందర్రావు : ఏమిట్రా? ఆ మదన్ మోహన్ గారు అలా సత్తు పళ్ళెం పట్టుకు తిరుగుతున్నాడు?

శంకర్రావు : "అందమైన ప్రేమరాణి చేయితగిలితే సత్తు రేకు కూడా స్వర్ణమేలే" అన్నపాట విన్నదగ్గర్నుంచి....!

4 రాధిక : ఏమేయ్ గీత, మావారు నన్ను తిడుతూనే పొగుడుతారే అని వయ్యారంగా అంది.

గీత : ఏమన్నాడే నీ భర్త ?

రాధిక : కోపంలో "కొడితే నీ ముత్యాల్లాంటి దంతాలు రాలిపోను" అని.

5. నర్సు : డాక్టరు గారూ ! పేషెంటుకి మీరు చేసిన ఆపరేషన్ సక్సెస్ అయి, కంటి చూపొచ్చింది కానీ...?

డాక్టరు : కానీ...... ఊ......చెప్పు

నర్సు : మీరు బిల్లు చెప్పిన తరువాత నోటి మాట పడిపోయింది.

6. గూర్ఖ : అమ్మా ! మీ వీధికి గూర్ఖా కావాలా.....?

అపరంజి : అఖ్ఖర్లేదు. ఎందుకంటే మావారు నిద్రపోయేటప్పుడు పెట్టేగురకకు దొంగలు రారు.

7. టీచర్ : శ్రీను ! నిన్న చెప్పిన పద్యమును గడ గడ తప్పుల్లేకుండా చెప్పు!

శ్రీను : పద్యం గుర్తులేదుగాని టీచర్, ఈ రోజు రిలీజ్ అయిన సినిమాలో ఒక పాట పాడుతాను టీచర్.

టీచర్ : ఆ.........?

8. తండ్రి : ఒరేయ్ రఘు, నీకు 10 చాక్లెట్లు ఇచ్చి నువ్వు, తమ్ముడు సమానంగా పంచుకోండి అంటే తమ్ముడికి ఎన్ని చాక్లెట్లు ఇస్తావు?

రఘు : (లెక్కలురాని రఘు) తమ్ముడికి మూడు చాక్లెట్లు మాత్రమే ఇస్తాను ఎందుకంటే తమ్ముడికి లెక్కలు రావుగా....!

9. పేషెంటు : డాక్టరు గారు! నాకు పళ్ళు అచ్చిరావటం లేదండి !

డాక్టరు : ఏమయింది?

పేషెంటు : మొన్న టి.వి లో ఫైటింగ్ వస్తుంటే మా ఆవిడ ఉద్రేకాన్ని ఆపుకోలేక ప్రక్కనే ఉన్న నా పళ్ళు రాలగొట్టింది. అయితే అయిందిలె అని నేను బంగారపు పన్ను కట్టించుకొంటే రాత్రి దొంగలు మాఇంట్లోకి వచ్చి ఆ పన్నును ఊడబీకి తీసుకొనిపోయారు.

10. భర్త : ఆ రాధ అంటే ఎవరో నిజంగా నాకు తెలీదే

భర్య : మరి రాత్రంతా వస్తుందా. రాధా? వస్తుందా -- రాధా -- అని అంటున్నారుగా!

భర్త : ఆ అప్పిగా డికిచ్చిన బాకీ తిరిగి వస్తుందా రాదా వస్తుందా రాదా అని కలవరించి ఉంటానే

11. రాము : పెళ్ళికూతురు సంగీతం టీచరని తెలిసికూడా వాడు పెళ్ళికెలా ఒప్పుకునాడు?

శ్యాము : వాడికి చెముడులే.

రాము : వాడికి చెముడైతే సరేకానీ ఆమె పాట వినలేక ప్రక్కింటాయన చచ్చాడే!

12. దొంగలు : (భర్తకుఫోన్‌చేసి) హలో! మీ ఆవిణ్ణి కిడ్నాప్ చేశాం ఓ లక్ష రూపాయలు ఇస్తే వదిలిపెడతాం.

భర్త : వదలడానికైతే ఒక్కరూపాయి కూడా ఇవ్వను. ఇంటికి పంపకుండా ఉండేందుకు ఎంత కావాలో అడగండి ఇస్తా !!

13. తల్లి : రవి, ఒక రూపాయకి ఒక ఐస్ క్రీమ్ కొంటే, రెండు రూపాయలకు ఎన్ని ఐస్‌క్రీమ్‌లు కొనవచ్చు?

రవి : ఒక్కటే కొనవచ్చు

తల్లి : అదెలా?

రవి : రెండు రూపాయలతో పెద్ద ఐస్‌క్రీమ్ కొనుక్కుతింటా.

14. టీచర్ : ఏమ్మా లత ఎగ్జాములో ఇచ్చిన ప్రశలు కష్టంగా ఉన్నాయా?

లత : లేదు టీచర్, వాటికి జవాబులు వ్రాయటమే కష్టంగా ఉంది.

సి.హెచ్. శి వనాగేశ్వరరావు, AML - 18

## బాల కార్మికులు - భలేకార్మికులు

బాలలకు ఈ శ్రమయేల ? - భావి భారత పౌరులకు ఈ పరిశ్రమేల ?
బలపం పట్టాల్సిన బాలలు - బండలు మోస్తుంటే చలించదా మీ మనసు ?
పలక మోయాల్సిన బాల్యం - బ్రతుకుమోస్తుంటే జలదరించదా మీ ఒళ్ళు
గోరుముద్దలు తినాల్సిన బాలలు - కూడు కోసం ప్రాకులాడుతుంటే గాయమవ్వదా మీ హృదయం?
ఆడుకోవాల్సిన బాల్యం - ఆకలితో అలమటిస్తుంటే ప్రవహించవా కన్నీళ్ళు మీ కంటినుండి ?
బాలకార్మిక జీవితాలు కరిగి పోతుంటే కరగదా మీ కఠిన హృదయం ?
మనుషులం మనం,మనుషులకు మనమేమైనా చేయగలం.

కె. సుమన్, RA-43

# చెప్పుకోండి చూద్దాం.................!

1) "అంతరిక్షనగరం " అని దేనిని పిలుస్తారు ?

జ) బెంగుళూరు.

2) భారతదేశంలో మొట్టమొదటిసారిగాఎవరి విగ్రహము పూజింపబడినది ?

జ) బుద్ధుని విగ్రహము

3) " పాదర్ ఆప్ జెనెటిక్స్ " అని ఎవరి పేరు?

జ) మెండల్

4) ఎవరెస్టు శిఖరమును మొట్ట మొదటి సారిగా అధిరోహిచిన మహిళ ఎవరు?

జ) ఝుంకోలూచి.

5) "వార్ అండ్ పీస్ గ్రంధ రచయిత " ఎవరు ?

జ కాంట్ లియోటాల్ స్టాయ్.

6) పోలియో టీకాను కనుగొన్నదెవరు?

జ) Jonas Edward salk

7) రవీంధ్రనాద్ ఠాగూర్ తరువాత సాహిత్యంలో నోబెల్‌బహుమతి పొందిన ఆసియాఖండ వాసి ఎవరు ?

జ) Yosunari kawa Bata

8) ఇన్సులిన్ కనుగొన్నదెవరు?

జ) Dr. Fredrick Grant

9) Land of drugs అని దేనిని పిలుస్తారు?

జ) కొలంబియాని

10) "Red planet" అని ఏ గ్రహన్ని పిలుస్తారు?

జ) కుజుడు.

11) ప్రపంచములో సూదుల ద్వారా చికిత్సను మొట్ట మొదటి సారిగా కనుగొన్న దేశీయులు ఎవరు ?

జ) చైనీయులు

12) లిటిల్ బాయ్, ప్యాట్ మ్యాన్‌లు ఎవరు ?

జ) రెండవ ప్రపంచయుద్ధములో వాడిన అణుబాంబులు

13) తాలిబాన్ అనగా ?

జ) విద్యార్థి

14) మన భారతదేశములో ప్రస్తుత అమెరికా రాయబారి ఎవరు ?

జ) రాబర్ట్ బ్లాక్ విల్.

15) భారతదేశములో మొట్టమొదటిసారిగా నాణెములు చలామణిలోకి వచ్చిందెక్కడ ?

జ) బీహార్ తూర్పు ఉత్తర ప్రదేశ్

16) ఆంధ్రనగరము అని దేనిని పిలుస్తారు ?

జ) ఓరుగల్లు.

సి. హెచ్. శివనాగేశ్వరరావు, AML-18

# కెరీర్ ప్లానింగ్

కెరీర్.........

కెరీర్ అంటే ఏమిటి ? ప్రతి మనిషికీ ఒక కెరీర్ వుంటుంది. అమితాబ్ బచ్చన్‌కి యాక్షన్ కెరీర్, ఒక ఆటో వాడికి ఆటో డ్రైవింగ్ కెరీర్, రమేష్ కృష్ణకి టెన్నిస్ కెరీర్, ఒక భర్త చాటు భార్యకి కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించటం కెరీర్, ఒక విద్యార్థికి చదువు కోవటం కెరీర్.

ప్రత మనిషికి వుండే ఈకెరీర్ సక్రమంగా ఏర్పరుచుకోవగానికి ప్లానింగ్ చాలా అవసరం. సరైన ప్లానింగ్ లేకపోతే భవిష్యత్తు సజావుగా సాగటం కష్టం. కాంపిటీషన్ ఎక్కువైన ఈ రోజుల్లో, అందరూ తమ కెరీర్‌ని సమాజ పరిస్థితులకుఅనుగుణంగా ఏర్పర్చుకొని, తమ జీవితాలకు, జీవన విధానాలకు సరిపడే కెరీర్‌నే ఎంచుకోవాలి.

కెరీర్ ప్లానింగ్‌లో ఎదురయ్యే సమస్యలు అనేకం . అందులో మొదటిది సరియైన అవగాహనా శక్తి లేక, సరిగ్గా ప్లాన్ చేసుకో లేకపోవటం. కొందరు ఏదో చదువుతున్నాం అంటే చదువుతున్నాం అన్నట్లు తమ విద్య కొనసాగిస్తారు. స్కూల్ చదువు పూర్తయ్యాక ఏ సబ్జెక్ట్‌లో సీటు వస్తే అదే చదివేస్తారు. అలా కాకుండా ముందునుండి ప్లాన్డ్‌గా వుంటూ ఏ సబ్జెక్ట్‌లో తమకు ఇంటరెస్ట్ వుందో తెలుసు కోవాలి. తమకు ఏ వృతి చేపట్టడం ఇష్టమో నిర్ణయించుకొని, దానికి ఏం చదవాలో .... ఎలా చదవాలో, అలా చదవటం మంచిది. ఓఅబ్బాయి బాగా డబ్బుసంపాదిస్తున్న చార్టెడ్ అకౌంట్‌ని చూస్తాడు. దానికి ఏం చదవాలో తెలియక,యం.పి.సి మంచి గ్రూపు కదా ! అని అది తీసేసుకొని కష్టపడి చదివేస్తే ప్రయోజనం వుండదు. దానికి కామర్స్ చదివితే మంచిదని, ఆ తరూత ఆర్టికల్స్ చేయాలని తెలుసుకొని ఎలా చదవాలో ప్లాన్ చేసుకుంటే అతడు పడే కష్టానికిఫలితం దక్కుతుంది.

కొందరు పెద్దలు తమ యిష్టానుసారంగ పిల్లలు చదవాలని నిర్ణయిస్తారు. తాము చిన్నప్పుడు ఇంజనీరు కావాలని అనుకొని కాలేకపోయినందుకు , అదే యింజనీరింగ్ తమ పిల్లలతో చదివించాలని ఆశిస్తారు. పిల్లల అభిప్రాయానికి ప్రాముఖ్యతనివ్వరు . తమ యిష్టానుసారంగా కొడుకును ఇంజనీరింగ్‌చదివించాలని తల్లి తండ్రుల ఆశ, కానిఆ కొడిక్కి లెక్కలంటే విసుగు, అతనికి 'లా' అంటే యిష్టం, కాని తండ్రిని ఎదిరించి చదివే ఆర్థిక స్వేచ్ఛగానీ, వాదించగల మెచ్యూరిటి గానీ లేని అతను అభిరుచి లేని సబ్జక్ట్‌నే నిరాసక్తంగా చదువుతూ వుంటాడు . ఎం సెట్ పరీక్ష రోజున రాత్రంతా తల్లి తండ్రి మేల్కొని చదివిస్తారు. రిజల్ట్స్ కోసం కళ్ళలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తారు. ఎంసెట్‌లో ఎలిజిబిల్ కాని ఆ అబ్బాయిని తిట్టి కొట్టి బాధిస్తారు. ఎంసెట్ పాస్ అవ్వని అతను తను దేనికీ పనికి రాని వాడినేమో అన్న నిరాశతో ఆత్మహత్యచేసుకుంటాడు. లేదా పెసిమిస్ట్ అవుతాడు. దానికి కారణం అతనిలో తెలివితేటలు లేకపోవటం కాదు. అభిరుచి లేని విషయం అవగాహన చేసుకునే శక్తిలేకపోవటం. అలా కాకుండా అతను, తన తండ్రికి నచ్చజెప్పి ఒప్పించి యిష్టమైన 'లా' నే చదివుంటే గొప్ప లాయార్ అయ్యుండే వాడు కదా! ఇలాంటి సమస్యలువున్న పిల్లలుధైర్యంతో పెద్దల మనసు మార్చి అను కూలమైన పరిస్థితులు కల్పించుకోవాలి. అంతే కాని యిష్టం లేకపాయినా రాజీపడి పోకూడదు. ప్రతి విషయంతోనూ రాజీపడటం పిరికివాళ్ళ లక్షణం. పెద్ద వాళ్ళు కూడా పిల్లల అభిప్రాయాలకు విలువ యివ్వటం మరీ ఉత్తమం.

మనిషి జీవితంలో వర్తమానం కంటే భవష్యత్తుకు విలువ ఎక్కువ ఆ భవిష్యత్తుకు పునాది లాంటి వర్తమానాని క్రమంగా ప్లాన్ చేసుకోవాలి. తమ ఆలోచనలకి అభిరుచులకి హాబీలకి అనువైన కెరీర్‌ని ఒక గమ్యాన్ని ఎంచుకొని దాని కోసం కృషి చేయాలి. దాన్ని మనం సాధించగల్గుతామో లేదోనని యిన్‌ఫీరియారిటి కాంప్లెక్స్‌తో భాదపడకుండా, ధైర్యంతో సాదించాలి. దానికి ప్లానింగ్ చాలా అవసరం ఎటు పడితే అటు వెళ్ళి గమ్యం చేరడంకన్న ఒక నిర్దిష్టమైన మార్గాన్ని ఎంచుకోవటం శ్రేయస్కరం.

ఇకపోతే కెరీర్ అంటే చదువు ఒక్కటే అనే దురభిప్రాయంతో చాలా మంది ఉంటారు. ఆ ఉద్దేశ్యంతోనే చాలా మంది పెద్దవాళ్ళు పిల్లలను మిగతా ఏ విషయం జోలికి వెళ్ళనివ్వరు.

హైజంప్ అంటే యిష్టమున్న పిల్లవాడ్ని "ఏమిటా గెంతులు, చదువుమానేసి, ఆ ఆటలేమిటి" అంటూ కేకలేస్తూ వాళ్ళ అభిరచుల్ని ఆదిలోనే తుంచేస్తూ వుంటారు, అలా చేయటం మంచిది కాదు. చదువు జీవితానికి అవసరం అంతే కాని చదువే జీవితానికి పరమావధి కాదు.

చదువులోనే కాకుండా ఇంకా ఎన్నో రంగాలలో రాణించవచ్చు, పేరు ప్రఖ్యాతులు సంపాదించవచ్చు. ప్రపంచమంతా మెచ్చుకునే 'రవివర్మ' పోస్ట్ గ్రాడ్యుయేటేమీ కాదు. బోల్డెంత డబ్బు హోదా వుండే యాక్టర్లెంతోమంది గ్రాడ్యుయేట్స్ కాదు. వారి కెరీర్ కేమీ లోపం లేదు కదా! మాండలీన్ శ్రీనివాస్ తండ్రి, సచిన్ తెండూల్కర్ తండ్రి, విశ్వనాథ్ ఆనంద్ తండ్రి. ఇదే విదంగా తమ కొడుకుల్ని నిర్ధేశించి వుంటే మన దేశం గొప్ప వ్యక్తుల్ని కోల్పోయి ఉండేది. కదా !

భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవటానికి ఎమ్మేలు, బియ్యేలు చదవడం ఒక్కటే మార్గం కాదు. మనకు వచ్చిన నచ్చిన ఏవిద్యలో అయినా పైకి రావచ్చు ఎన్నో కష్టాలు పడి, ఇల్లు తాకట్ట పెట్టుకొని చదివిన ఒక పోస్ట్ గ్రాడ్యుయేటు కంటే, టెన్త్ చదివి టి.వీలో, వాచ్‌లో రిపేరింగ్ చేసుకొని బ్రతికే వ్యక్తే నిశ్చింతగా జీవిస్తాడు . దేని ప్రత్యేకత దానిది అన్నట్లుగా ఏ వృతిలోనైనా మన జీవితాలకు సక్రమముయిన గమ్యం ఏర్పరుచుకోవచ్చు.

మరి కొంత మంది పెద్దలు, కొన్ని రోజులు డాన్సో సంగీతమో నేర్పిస్తారు. అది సమాజంలో స్టేటస్ కోసం . "మా అమ్మాయికి పళ్ళేం పై డాన్స్‌చేసేవరకు నేర్పించాం. మా అమ్మాయి కృతులవరకు పాడగలదు అని చెప్తూ ఉంటారు. ఆ తరువాత డాన్స్ మానేసిన అ అమ్మాయికి ఒళ్ళు రావటం, నేర్పించిన దానికి డబ్బు వృధా అవడం తప్ప లాభమేమిటి ? అలా కాకుండా డాన్స్‌ని లేదా సంగీతాన్ని తన కేరీర్‌గా మలచుకోనే ఉద్దేశ్యం వుంటే సాధన చేసినా ఫలితం. ఏ ఆర్ట్ అయినా కెరీర్‌గా కాకుండా కాలక్షేపానికో, సరదాకో అయితే శ్రమ , అమూల్యమయిన కాలం దండగ. అందుకే ప్రతి వ్యక్తి తన కెరీని తనే నిర్ణయించుకొని దాని కోసం సరైన రీతిలో కృషి చేయాలి.

**బి.కె.ఎమ్. రాజు,** RMC - 29



14)



# నవ్వండి!

1. "అయ్యా ధర్మం చెయ్యండి బాబు " అన్నాడో బిచ్చగాడు

"ఇదిగో 5 పైసలు తీసుకో".

"నేను బిక్షగాళ్ళసంఘానికి అధ్యక్షుణ్ణి 25పైసలు కంటే తక్కువ తీసుకోను"

" నేను పిసినారి సంఘం అధ్యక్షుణ్ణి 5పైసలు కంటే ఎక్కువ ఇవ్వను".

2, ఇద్దరు పెద్ద మనుషులు ఒక విమానంలో ప్రయాణిస్తూంటారు . వార్దిదరు నేను గొప్ప -నేను గొప్పని అరుస్తూతోటి ప్రయాణీకులకుబాధ కలిగిస్తున్నార్రు.

| | | |
|---|---|---|
| రాజేష్ | : | నా ఫోటో కింద పడితే అది దొరికిన వాడు చాలా ఆనందిస్తాడు. |
| మహేష్ | : | కాదు నా ఆటో గ్రాఫ్ క్రిందపడితే దొరికినవాడు ఆనందిస్తాడు. |
| పైలెట్ | : | ఇప్పుడు మీ ఇద్దర్ని క్రిందపడేస్తే ప్రయణీకులంతా అనందిస్తారు. |
| 3. భర్త | : | ఒసేయ్ ! కాస్త అలసిపోయాను టీ పెట్టివ్వు |
| భార్య | : | అలాగే నండి (టీ ఇచ్చినతరువాత ) |
| భర్త | : | ఎంటి టీ ఇంత దుమ్ముగా వుంది ? |
| భార్య | : | ఇది సూపర్ డస్ట్ 'టీ'కదండి.... |
| భర్త | : | ఆ.......... |

**4.** విద్యార్థులు వ్రాసిన పరీక్ష పేపర్లు దిద్దడానికి పేపర్ల కట్టను చంకన పెట్టుకొని వెళ్తున్న లెక్చరర్ని ఒక కొంటె విద్యార్థిలా అన్నాడు.

విద్యార్థి : సార్ .... భలే వారు మీరు . ఒక గాడిద బరువు మోస్తున్నారు.

లెక్చరర్ : ఒక్క గాడిద బరువు కాదునాయనా ! వంద గాడిదల బరువు మోస్తున్నా.

5) పల్లెటూరి
అమాయకుడు : టైమెంతయిందండి !

పట్నందొర : తొమ్మిదీ పది అయింది బాబు

పల్లెటూరి
అమాయకుడు : సరిగ్గా చెప్పండి తొమ్మిదా? పదా?

6) జడ్జి : హత్య జరిగినప్పుడు చేతిలో కెమెరా పట్టుకుని కూడా ఫొటో ఎందుకు తీయలేదు ?

సాక్షి : అక్కడ ఎవ్వరూ నవ్వలేదు సార్!

7) రాముడు : ఏంటి సోముడూ వంటి నిండా ఆ దెబ్బలేమిటి ?

సోముడు : నీవిచ్చినా సలహా వల్ల

రాముడు : ఏమిచ్చాను ? పెళ్ళి చూపుల్లో ఆడపెళ్ళివారు ఇచ్చేదానికి ఇస్తామన్న దానికి ఎక్కువ అడగమన్నాను అంతేగా......

సోముడు : అలాగే చేశాను స్కూటరు ఇవ్వగలమన్నారు. నేను కారడిగాను కట్నం లక్ష ఇవ్వగలమంటే లక్షన్నర అడిగాను. పిల్ల నచ్చిందా అంటే వాళ్ళమ్మ కూడా నచ్చిందని చేప్పానుఅంతే....

8) రవి : మనుషుల కంటే జంతువులు చాలా గొప్పవిరా రాము

రాము : ఎలా ?

రవి: పాతిక గుఱ్ఱాలు పరిగెడితే అరవై వేల మంది చూస్తారు . వంద మంది జనం పరుగెత్తినా ఒక్కగుఱ్ఱమూ వచ్చి చూడదుమరి.

కె. రాజేంద్ర రెడ్డి, TMC - 68



# దళిత సాహిత్య సదస్సు - ఒక సమీక్ష

**(జనవరి 24, 25 - 2002)**

**డా॥ మట్టివాడ శివరామ్, లెక్చరర్, సంస్కృత విభాగం**

భావాన్ని వ్యక్తీకరించడానికి భాషపుట్టింది. కాల క్రమంగా మానవుడు తనకు నచ్చిన ప్రకృతి దృశ్యాలను, ధర్మాలను సాహిత్యం పేరుతో గ్రంథస్థం చేసాడు. అలా ప్రారంభమైన సాహిత్యం నేటికి కూడా కావ్య కథాది రూపాలతో అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్నది. ఆ సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం అని రెండు విధాలుగా స్థూలంగా విభజించవచ్చు. ఆ ఆధునిక సాహిత్యం భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, దిగంబర కవిత్వం మొదలైన రూపాలతో శాఖోపశాఖలుగా విస్తరిల్లింది. అలాంటి వాటిల్లోనే ఒకటి దళితసాహిత్యం.

అణగదొక్కబడిన జాతి తమ అస్తిత్వాన్ని ప్రశ్నించడం ప్రారంభించింది. దళితకవులు తమ వేదనను, బాధలను కవిత్వరూపంలో తెలియ జేయడం ప్రారంభించారు. ఆ దళిత సాహిత్యం మీద అవగహనకై ప్రాచ్య భాషాపరిషత్తు దళితసాహిత్య సదస్సు పేరుతో ఒక చర్చను జరిపింది.

**దానిపై ఒక సమీక్ష:**

మొదటి సమావేశంలో రెవ.ఫా. ఎస్. ఫిలమెన్ రాజు, రెవ. ఫా. డా॥ లూయిజేవియర్, ఫా. బోస్కో, డా॥ గుమ్మా సాంబశివరావుగారు 'దళిత సాహిత్యం' ప్రాధాన్యతను వివరించగా డా. ఎండ్లూరి. సుధాకర్ 'కీలకోపన్యాసం' చేసారు.

**డా. ఎండ్లూరి సుధాకర్.**

అణచబడిన అక్షరాలు ఈరోజున లయోలా కాలేజీ ప్రాంగణాన్ని అలంకరించాయి. వేల సం॥ ల దళిత సాహిత్యాన్ని సూర్యకిరణాల వేగంతో వెళ్ళినా ఒక్కరోజులో వర్ణించడం అసాధ్యం. ఆంధ్ర దేశంలో దళిత సాహిత్యం ఎలాగో, అలాగే ఆఫ్రికాలో నల్లసాహిత్యం ప్రారంభమైంది. అదే నేటి దళిత సాహిత్యానికి పునాది. నల్లసాహిత్యంలో మతమే హింసకు పునాది అని చెప్పబడుతున్నది. ఆ నల్లసాహిత్యంలోని ఒక కవిత.

వాళ్ళు మా గూడానికి రానప్పుడు
మా చేతుల్లో భూములున్నాయి.
వాళ్ళ చేతుల్లో బైబిల్ ఉన్నది
'రండి' కలసి ప్రార్థన చేద్దాం అన్నారు
మేం ఒంగి ప్రార్థన చేస్తూ
'ఆమెన్' అనే సరికి
మా చేతుల్లో బైబిల్ ఉన్నది
వాళ్ళ చేతుల్లో భూములున్నాయి.

మను ధర్మశాస్త్రం మొదట వర్ణ వ్యవస్థను తెలియజేసింది. అందులో శూద్రులు వారిలో కూడా అతి శూద్రులుగా చెప్పబడిన పంచములే దళితులు వారిసాహిత్యమే దళిత సాహిత్యము

మహాభారతంలో ఛండాల, స్వపచ ఇత్యాది దళిత సమానార్ధక పదాలు కనిపిస్తూ ఉన్నాయి. ధర్మవ్యాధుడు దళితుడు. "బసవేశ్వరుని చరిత్రలో" వైదిక మతాన్ని నిరసించి, శైవ మతాన్ని ప్రోత్సహించిన బసవేశ్వరుడు దళితుడు. శివుడొక్కడే కులాలక తీతుడని బసవేశ్వరుని నమ్మకం.

అన్నమయ్య "తందనానా తానా" అనే పదాలు దళితగీతాలు, ఆముక్త మాల్యదలోని మాలదాసరి కథ భక్తికి-పుట్టుకకు, భక్తికి-మతానికి ఉండే ప్రాధాన్యతను తెలియజేస్తుంది. వేమన, వీరబ్రహ్మం మొదలైన వారు వర్ణవ్యవస్థను వ్యతిరేకించారు.

గురజాడ 'మంచి అన్నది మాలనైతే మాలనేనౌతాను' అని సంస్కరణోద్యమాన్ని ప్రారంభించారు. సాహిత్యానికి కులాలకు అవినాభావ సంబంధం ఉన్నది. దాని మీద తిరుగుబాటు చేసిన కవి గుఱ్ఱంజాషువా. ఆయన రచించిన 'గబ్బిలం' ఒక విప్లవం. తెలుగు సాహిత్యంలో దళితుడు ఒక గబ్బిలం వంటి వాడు. గబ్బిలం పక్షి కాదు. జంతువూ కాదు. పైగా తలక్రిందులుగా వ్రేలాడుతుంటుంది. దళితుడు గబ్బిలం వంటి వాడు.

కవిత్వం ఒక అగ్ని, ఒక హోరు. దాన్ని ఆపడం ఎవరితరమూ కాదు.

బ్రాహ్మణీయ భావనలకు, భూస్వాముల భూవ్యవస్థకూ రెండింటికీ దూరం చేయ బడ్డాడు దళితుడు. అందుకే స్థానంకోసం ప్రశ్నిస్తున్నాడు. రాజకీయమైనా, సాహిత్యమైనా ఏనాటికైనా దళితులదే.

స్వానుభవం వేరు. సహానుభవం వేరు. ఉన్నవ లక్ష్మీనారాయణగారు క్రైస్తవ మత ప్రాచుర్యాన్ని ఆపడానికే వ్రాశారు కానీ, దళితుల మీద అభిమానంతో కాదు. కంచికచర్లలో దళితులపై జరిగిన హింసను ఒక సంఘటనగా మార్చి దిగంబర కవులు తమ సాహిత్యంలో విమర్శించారు. '85' లో ప్రారంభమైన ఆ ఉద్యమం కవిత్వంలో ఒక మలుపునకు కారణమైంది.

దళిత సాహిత్యానికి అంతం లేదు. దళితుల కన్నీళ్ళు, వేదన ఉన్నంత కాలం ఈ సాహిత్యం నిలిచే ఉంటుంది.

డా॥ ఆర్ రవీంద్ర భాస్, రెవ. ఫా. డా॥ పి. ఎఫ్. జయబాలన్ గార్ల పర్యవేక్షణలో దళిత పాట, దళిత దీర్ఘకవిత, దళిత స్త్రీ వాదం అనే దానిపై చర్చ జరిగింది.

**దళిత పాట - గోరటి వెంకన్న**

దళిత పాటలలో ఆనందం లేదు. వేదన, దుఃఖం మాత్రమే ఉన్నాయి. దలితుల పాటలు గుర్తింపు కోసం కాదు అవి కేవలం తమ బాధలను వ్యక్తపరచడానికే అయ్యాయి. దళితుల పాట భక్తి ఉద్యమ కాలం నుండే ఉన్నది. కొండలను, కోనలను, పంచభూతాలను, ప్రకృతిని, శ్రమను మాత్రమే నమ్ముకున్నారు దళితులు. అందుకే వారు హింసను ఎన్నడూ ఆశ్రయించలేదు. వారి పాటల్లో భాషా సౌందర్యం అనుభవమే ఎక్కువ ఉంటుంది. దళితుల పాటల్లో జీవితం ఉన్నది. మానవీయ స్పర్శ ఉన్నది.

## దళిత దీర్ఘకవిత డా॥ కె. సంజీవరావు

వచన కవిత్వంలో ఒక భాగం దీర్ఘకవిత. longer Poems అనే ఆంగ్ల భాషా ప్రభావంతో వచ్చినదే ఈ దీర్ఘకవిత. 1934 లో మొదటిసారిగా ఆంగ్ల సాహిత్యంలో ప్రారంభింపబడింది. ఉమర్ ఖయ్యాం రుబాయిలు కూడా

దాదాపు అందులో భాగమే. కుందుర్తి వచన కవిత్వాన్ని ప్రజాస్వామిక పంథాలో నడిపించారు. శ్రీ శ్రీ, కుందుర్తి వంటి వారు ఛందస్సులో కవిత్వం వ్రాయ కలిగినప్పటికీ, వచన కవత్వమే వ్రాసారు. వచన కవిత్వంలో శిల్పం, సాహిత్యం, రచన అన్నీ ప్రజలకనుగుణంగా ఉన్నవే.

1956 లో కుందుర్తి వ్రాసిన 'తెలంగాణా' మొదటి దీర్ఘకవిత. శీలా వీర్రాజు, బైరాగి, సి.నా.రె. శివారెడ్డి, వరవరరావు మొదలైనవారు తరువాత కవులలో ప్రముఖులు. 'ఖాదర్' పుట్టుమచ్చ, 'జూలూరికవి' గుడికట్టె, కుందుర్తి తెలంగాణా, మద్దూరి నగేష్‌బాబు, 'రచ్చబండ', ఎండ్లూరి సుధాకర్ వ్రాసిన 'కొత్త గబ్బిలం' ఇవి దళిత దీర్ఘ కవితలకు ఉదాహరణలు.

అలాగే చాలా మంది తెలంగాణా కవులు తమదైన శైలిలో దీర్ఘ కవితలు వ్రాసారు.

**స్త్రీ వాదం - కుమారి. టి. స్వరూపరాణి**

మౌఖిక సాహిత్యం అనంతమైనది. ఆ పంథాలో దళిత స్త్రీలు అనేక పాటలు, సామెతలు, కథలు రచించారు. భూస్వామ్య వ్యవస్థలో మానసికంగా, శారీరకంగా అనేక విధాలుగా దళిత స్త్రీ హింసింపబడింది జోగినులు, మాతంగుల పేరుతో దురాచారాలకు బలి అవుతున్నది కూడా దళిత స్త్రీయే. లిఖిత సాహిత్యంలో దళిత స్త్రీ మొదటగా క్రైస్తవ సాహిత్యంలో కనిపిస్తున్నది. దళిత స్త్రీల కవిత్వానికి దళిత కవుల కవిత్వాలు ప్రోత్సాహకాలయ్యాయి. దళిత స్త్రీలలో వర్గ స్పృహ, సామాజిక స్పృహ స్పష్టంగా ఉన్నది.

తరువాత డా॥ చల్లా శ్రీరామచంద్రమూర్తి, శ్రీ కొచ్చర్లకోట వేంకట సుబ్బారావు గార్ల నిర్వహణలో 'దళిత భాష, దళిత బి.సి. సాహిత్యం, దళిత ముస్లిం సాహిత్యం అనే దానిపై చర్చ జరిగింది.

**దళిత భాష శ్రీ మద్దెల శాంతయ్య**

భావవ్యక్తీకరణకు ఒక్కొక్కరికి ఒక్కొక్క పద్ధతి ఉంటుంది. శిష్ట భాష స్థానంలో దళితులు తమ భాషను ఉపయోగించారు. నింద్యమైన చాలా పదాలు సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. ప్రామాణికమైన భాషకన్నా వ్యావహారికమైన వారి భాషే సాహిత్యానికి పునాదియైనది. కృత్రిమమైన ఆ భాషకన్నా, సహజంగా తమ భాషలో ఉన్న వంటలను, సామెతలను, పదాలను దళితులు తమ భాషలో ఉపయోగించారు. దళితుల భాషలో మాండలికాలు ఎక్కువ. వృత్తులే చాలా మందికి ప్రవృత్తులైనాయి. ఏ నిఘంటువులలోనూ లేని పదాలను దళితుల తమ భాషలో ఉపయోగించారు. కాబట్టి దళిత సాహిత్యానికి నిఘంటువు అవసరమే. ఇంకా సాహిత్యానికి చేరువుకాని అనేక దళిత పదాలు సాహిత్యానికి దగ్గర చేయాలి.

**దళిత బి.సి. సాహిత్యం శ్రీ బెల్లి యాదయ్య.**

సాహిత్యాన్వేషణ అనేది పుట్టుకనుండే ప్రారంభం కావాలి. ప్రస్తుతం మనం ప్రభుత్వరంగ వ్యవస్థ నుండి పెట్టుబడీదారి వ్యవస్థకు దారి తీస్తున్నాము. ఒక విధంగా దళితులు రిజర్వేషన్‌ల పేరుతో వంచన చేయబడుతున్నారు. అణచి వేయబడుతున్న ఈ బి.సి.లు మరి యొక్క అణచి వేయబడ్డ దళితులను అవమానించకూడదు.

**ముస్లిం మైనారిటీ సాహిత్యం డా॥ ఎండ్లూరి సుధాకర్ బాబు**

నా చిన్నప్పటి నుంచీ వింటున్నాను
కుల నిర్మూలన, దోమల నిర్మూలన
అవి ఇప్పటికీ కుడుతూనే ఉన్నాయి
కులాన్ని నిర్మూలించండి
దేశం బాగు పడుతుంది

దోమలను నిర్మూలించండి

దేహం బాగు పడుతుంది.

ఆంధ్ర దేశంలోని బి.సి.ల్లో 93 కులాలున్నాయి. రజకుడు, శంభుకుడు రామాయణంలోని బి.సి.లు కాగా, ధర్మవ్యాధుడు మహాభారతానికి చెందిన వాడు. వసు చరిత్ర వ్రాసిన రామరాజభూషణుడు. మొల్ల రామాయణమును వ్రాసిన ఆతుకూరి మొల్ల బి.సి.లే. వారికి సాహిత్యంలో సముచిత స్థానం లభించడం లేదు.

ఉపమ కలిగిన, శయ్యయున్నను

అంఘ్రి భవుని కావ్యము గ్రాహ్యంబు కాదు.

పక్వాన్నమైన సంస్కారయుతమైన

పాయసంబుకాక దృష్టంబు హస్యంబు కాదు.

అని అప్పకవి శూద్ర కవిత్వాన్ని నిరసించాడు. కులం వ్యక్తిత్వాన్ని, అస్తిత్వాన్ని నిర్దేశిస్తుంది.

'వెంటాడే తరాలు' బి.సి.ల మొదటి ఆవిష్కరణ

మంద నా గురుకులం

తాత తండ్రులు నా ఉపాధ్యాయులు

కొండకోనలు నా తరగతి గదులు

అనే వాటిల్లో గోపాలకుని దృక్పథం. పశువిద్య చక్కగా ప్రతిఫలిస్తాయి.

విజయిశ్రీ అనే కవయిత్రి

మంగలి ఎంకటి గాడివి నువ్వు

కొండ ఎంకటి గాడి భార్యను నేను

అనే వాటిని చదివితే దళిత కవిత్వం అంటే ఏమిటో తెలుస్తుంది. దళిత కవిత్వం మాట్లాడుతున్నట్లుగా ఉంటుంది. స్పష్టత ఉంటుంది.

ఎవరికి మిత్రులం
అటు ఓ.సి. లు కావాలని ఆరాటం
ఎవరికి శత్రువులం ఇటు యస్.సి. లలో చేర్చాలని పోరాటం
త్రిశంకు స్వర్గంలో ఉన్న బి.సి.లు ఇప్పటికైనా బయట పడాలి. వాస్తవాన్ని గ్రహించాలి.

అమీర్ ఖుశ్రో ముస్లిం కవిత్వానికి ఆద్యుడు, షేక్ మస్తాన్ వ్రాసిన "తెలుగు సాహిత్యానికి ముస్లింల సేవ' అనేది ముస్లిములు చేసిన సేవను వివరిస్తుంది.

సాహిత్యం మనుషులను దగ్గరకు చేర్చాలే కానీ దూరం చేయకూడదు.

అధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీసుబ్బారావుగారు అవమానం ఎవరికైనా ఒక్కటే కాబట్టి వ్యక్తి దూషణ మంచిది కాదని తెలియ చేసారు.

చివరి సమావేశం డా॥వి. వల్లభరావుగారు, డా॥ గోపాలరెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. దానిలో దళిత కవిత్వం సౌందర్యవిమర్శ, దళిత సాహిత్య విమర్శనా దృక్పథము అనే అంశాల మీద చర్చజరిగింది.

## దళిత కవిత్వం సౌందర్య విమర్శ - శ్రీమద్దూరి నగేష్ బాబు

ప్రపంచ సుందరీమణుల పోటిని శ్రీమద్దూరి నగేష్ బాబు 'ముక్కొంకర మూతొంకర కవిత'లో నిశితంగా విమర్శించారు. కృత్రిమమైన సౌందర్యంకన్నా సహజ సౌందర్యంతో ప్రకాశించే దళిత స్త్రీ సౌందర్యమేనిజమైనది, శాశ్వతమైనది అని తెలియజేసారు.

'వాహ్వా' అనే ప్రాచీన కవిత్వాన్ని 'వాయ్యో' అనిపించే స్థాయికి దళిత కవులు తెచ్చారు. దళిత కవిత్వంలోని సౌందర్యాన్ని అన్ని కోణాలలో నుంచి చూడాలి:

**భాష :-**

కవిత్వానికి మొదటి సౌందర్యం. అందుకే దళితులు తమ కవిత్వంలో తమ స్వంతదైన భాషను ఉపయోగించారు. Spoking poetry మాట్లాడే కవిత్వం.

ఒక్క నాటకాన్ని ఒక్కడే వందగొంతుకలతో మాట్లాడే తోలు బొమ్మలాట వాడిలాగా కవిత్వాన్ని మాట్లాడించారు దళితులు. హిందూత్వాన్ని నిరసించిన దళితులు, క్రైస్తవులు ముస్లిములులాగా మారారు. అందుకే

'మతానికి సాయిబునైనా

కులానికి దళితుణ్ణి' అని భాజా తన మాటల్లో పలుకుతారు.

నా నల్ల కావ్యానికి

నిన్ను కావ్యనాయికగా ప్రతిష్ఠిస్తున్నాను' అని శ్రీ ఎండ్లూరి సుధాకర్ బాబు దళిత స్త్రీని ప్రశంసిస్తారు.

**3. ధ్వని :-**

"ఒరేయ్! నీ పేరు మనిషా"

అని శిఖామణి మనిషిని నిలదీసి ప్రశ్నించేదానిలో చురకలు కనిపిస్తాయి. దళిత స్త్రీ వాద కవిత్వంలో ఆర్ద్రత ఉంది. కవిత్వం బ్రతికే ఉందనడానికి ఈ దళిత కవిత్వమొక ఉదాహరణ

## దళిత సాహిత్యవిమర్శనాదృక్పధము - సీతారాం

"ఇప్పుడు మేం ఎటునడిచినా పురోగమనమే" అన్న దళిత కవుల మాటలలో ఆత్మస్థైర్యం కనిపిస్తున్నది. అయితే వారి కవిత్వానికి చక్కటి విమర్శ కావాలి. మౌలికంగా ఈ దళిత సాహిత్యానికి విమర్శను చేసినవారు శ్రీలక్ష్మీనర్సయ్య. వారి కవిత్వంపై కొన్ని విమర్శలు.

1. దళిత కవుల్లో ఆవేశమే కాని వ్యూహం లేదు.

2. దేశీయ మార్క్సిజ భావాన్ని దళితులు ప్రతిపాదించారు.

3. నిర్దిష్టతా వాదాన్ని దళితులు తమ కవిత్వంలో పొందు పరిచారు.

అయితే ఏకనాయకత్వంగా కాక సమిష్టి నాయకత్వంగా ఉన్నప్పుడే దళిత కవిత్వం ప్రకాశిస్తుంది.

తరువాత రోజు ఔత్సాహిక కవులకు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు.



# నీ ప్రేమకై

ఎంతగా తపించానో
నీకై మరెంతగా నిరీక్షించానో

ఆకసం శశి బింబునికై
ఎదురుచూసినట్లు
భక్తుడు భగవంతునికై
తపస్సుచేసినట్లు
తుమ్మెద పుష్పానికై
తహ, తహ లాడినట్లు
పుడమి నింగికై నిరీక్షించినట్లు
నే నిరీక్షిస్తున్నాను.

నాదనే స్వగతంలో నా "చరిత"కు నీవు
ఓ తారలావుండి పోతావు".
"నీ లేమిచే నాలో విరహ ప్రకంపనలు
ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి".
"నీ జ్ఞాపకాల నీడలో నే సేదతీర్చుకుంటున్నాను".
నీకై నీరాకకై
ఈనా ఎదురుతెన్నులు ప్రియా !

సాంబశివరావు గడ్డం, DET-14

# జీవితం

నీతి లేని చోట మంచి ఉండదు.
మంచి లేని చోట నీడ ఉండదు.
నీడలేని చోట బ్రతుకు ఉండదు.
బ్రతుకు లేని చోట మనిషే ఉండదు.

జీవితములో ఉన్నాయి ఎన్నో నష్టాలు
ప్రతి మనిషికి తప్పవు కష్టాలు
ఒడిదుడుకులు ఎదుర్కొనే ఓ మనిషి
నీకు నీవుగా జీవితాన్ని సాధించి చూపించు.

బి. మోజెస్, Office Assistant

# భాషా బోధన - ఒక కళ

డా॥ రెంటపల్లి రవీంద్రభాస్, లెక్చరర్, తెలుగుశాఖ

సృష్టి సమస్తము అనంత కళా సమన్వితము. అట్టి కళ మానవునిలో స్పందనను కలుగజేయును. తద్వార ఆతడు చేయు ఆత్మానుభవాభివ్యక్తియే కళా శబ్ద వాచ్యము. ప్రకృతికి ప్రతిబింబము సృష్టించుట కళకాదు. తన అనుభూతి ఆధారముగా మూలము కంటె నీషద్భిన్నముగా, రమణీయముగా చేయు అభివ్యక్తి కళా శబ్దవాచ్యము.

అట్టి కళలనంతము. ప్రాచీనులు కళలరువది నాలుగనిరి. రానురాను వానిసంఖ్య ఆంధ్రుల జనసంఖ్య వలె విపరీతముగ పెరిగినవి. ప్రతివారు తమకనుకూలముగ అనేకములు జోడించిరి.

ప్రాచీన కాలము నుండియు భాషాబోధన కూడ ఒక కళగా పరిగణింపబడుచూ వచ్చినది. పాండిత్యము వేరు. బోధనాపటిమ వేరు. పండితుడు కవికాలేడు. కవి పండితుడు కానక్కరలేదు, పండిత కవులు చాల అరుదు. అట్టి యోగము హేమమునకు పరిమళ మబ్బుటే- అట్లే పాండిత్యము (అనగా విషయ పరిజ్ఞానము లేదా తదవగాహన) కలిగి బోధనా పటిమ గల అధ్యాపకులుండుట విద్యార్థుల చిరదీక్షాఫలమనవచ్చు.

మనపూర్వులు బోధనా పటిమ కూడ కవిత్వము వలె పూర్వజన్మసుకృతముగనే భావించిరి. అదియొక శాస్త్రమనియు దానియందు శిక్షణనీయ వచ్చుననియు పాశ్చాత్యుల వలె మనవారు తలంచినట్లు నాకనిపించుట లేదు. పాశ్చాత్యులు మాత్రము బోధనా పద్ధతుల (Methods of Teaching) గురించి అనేక ప్రయోగములు చేసియున్నారు. ఆయా పద్ధతుల విశిష్టతననుసరించి కొన్ని పద్ధతులు విశేష ప్రచారము నందినవి.

ఆధునిక కాలమున మారిన విద్యావిధానమున గురుకులములంతరించగా, పంచకావ్యపఠనము, శబ్దమంజరీ సాధనము మూలబడినవి - బోధించు అంశములు మారినవి. అట్లే పాశ్చాత్యుల విద్యా బోధనా విధానములు కూడ అనుకరింపబడినవి. కానీ విద్యాబోధన పద్ధతుల విషయమున వారికున్న గ్రంథములు మనకు లేవు. వానిని అనువదించు కొనుటో, లేక వానినే చదివి మన చదువుల కన్వయించు కొనుటో జరుగుచువచ్చినది. రానురాను అకాడమీలు, మొ॥ సంస్థలు ఆయా గ్రంధములననువదింపజేసి ప్రకటించుచున్నవి గనుక గ్రంధముల కొరత కొంత తీరినదనవచ్చును.

ఏమయినను సహజమయిన ప్రతిభ, విషయపరిజ్ఞానము లేని అధ్యాపకుడంతగా రాణించజాలడనుట సత్యదూరము కాదనుకొందును. తగిన శిక్షణ పొందని ఉపాధ్యాయుడు శిశు మన: ప్రవృత్తిని సరిగా అర్థము చేసికొనలేక వారిపై తన విసుగుదల ప్రకటించు అవకాశములు కలవు. కావున విద్యార్థులకు ఎట్లు బోధించిన విషయ మవగతమగునను విషయమున తగిన శిక్షణ పొందిన అధ్యాపకులు సహనమునకు మారు పేర్లై, దేశ భవిష్యత్తునకు పునాది రాళ్లయిన విద్యార్థులకు విద్య బోధించవలయును.

కనుక 'కళ' అయిన బోధనను సాధనచే, తన ప్రతిభతో దానికి మెరుగులుదిద్ది అధ్యాపకులు చిత్తశుద్ధితో బోధించిన నాడు తత్ఫలితము ఉత్తమ భావిపౌరుల రూపమున కళానందము కాగలదు. అదే దానికి సార్థకత. కళాపిపాసువులు సహృదయానందము నట్లు కలిగింతురుగాక!

# గురజాడ పూర్ణమ్మ కథ

**డాక్టర్ గుమ్మా సాంబశివరావు**, తెలుగు శాఖాధిపతి.

ఆధునికాంధ్ర సాహిత్యంలో యుగకర్తగా ప్రసిద్ధిపొందిన గురజాడ అప్పారావు గారి జననం (1862) ఆంధ్ర జాతికి అరుణోదయం. సంస్కృత సమాసభూయిష్టమైన రచనలతో, భావకవుల ఊహాప్రేయసీ సంబంధమైన రచనలతో కొట్టు మిట్టాడుతున్న ఆంధ్ర సాహిత్యంలో వ్యవహారిక భాషను ప్రవేశపెట్టిన భాషా సంస్కర్త గురజాడ. సామాజిక వికాసానికి సాహిత్యాన్ని సాధనంగా చేసుకొని అనేక సంఘసంస్కరణ పూరితమైన రచనల్ని వెలువరించాడు. తెలుగులో మొట్ట మొదటగా వ్యవహారిక భాషలో "కన్యాశుల్కము" నాటకాన్ని రచించాడు. గురజాడ రచించిన "దిద్దుబాటు" కథానిక తెలుగులో మొట్ట మొదటి కథానికగా ప్రసిద్ధి పొందింది. తెలుగులో కథాగేయాలను ప్రవేశపెట్టిన ఘనత కూడా గురజాడకే దక్కింది. ఈయన రచించిన దేశభక్తి గేయానికి అంతర్జాతీయ కీర్తి లభించింది. గురజాడ రచించిన 'లవణరాజుకల' 'కన్యక' 'పూర్ణమ్మ' అనే కథాగేయాలు ఆంధ్ర సాహిత్య సరస్వతికి అమూల్యా భరణాలుగా ప్రకాశిస్తున్నాయి. అతి బాల్య అతి వృద్ధ వివాహాలు అనర్థదాయకాలనే విషయాన్ని లోకానికి తెలియజేయడానికి పాఠకుల హృదయం ద్రవించే రీతిలో గురజాడ రచించిన 'పూర్ణమ్మ' గేయం ఒక విషాదాంత కావ్యం అనటంలో ఎలాంటి అభ్యంతరమూ లేదు.

'ముత్యాల సరాలు' అనే కొత్త ఛందస్సును సృష్టించిన గురజాడ అనేక గేయాలను ఆ ఛందస్సులోనే తాను చెప్పదలచుకొన్న భావాన్ని సామాన్య పాఠకునికి కూడా స్పష్టమయ్యేరీతిలో రచనలు సాగించాడు.

ఒక పూజారి కూతురైన పూర్ణమ్మ జీవితం అతి బాల్య, అతి వృద్ధ వివాహంవల్ల, ఎలా దుఃఖాంతమైందో వివరించే కథా గేయమే 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ'. ఆటలపాటలతో మైమరిచే పిల్లలకు పూర్ణమ్మ కథను గురజాడ చెప్పిన తీరు కరుణరసభరితంగా ఉంది. ఆ కథ ఈ రీతిలో సాగింది.

"మేలిమి బంగరు మెలతల్లారా- కలువల కన్నుల కన్నెల్లారా
తల్లులుగన్నా పిల్లల్లారా; విన్నారమ్మా ఈ కథను " అని ప్రారంభించి

"కొండల నడుమను కోనొకటున్నది.
కోనకి నడుమ కొలనొక టున్నది.
కొలని గట్టునా కోవెల లోపల
వెలసెను బంగరు దుర్గమ్మ" అని దుర్గాదేవి వెలసిన తీరును వర్ణించాడు.

పూజారింటిలో పుట్టిన పూర్ణమ్మ "ఏయే వేళల పూచేపువ్వుల ఆయావేళల" దుర్గకు అందించేది. "ఏఋతువుల పండే పళ్లను ఆయా ఋతువుల" అందించి బంగరు దుర్గను భక్తితో కొలిచేది.

పూర్ణమ్మ కొంత పెద్దదయింది. ఆమె నడకల్లో ఒయ్యారం, శరీరంలో సొగసుమించగా ఆమెరూపం కమనీయంగా ఉన్నది. డబ్బుకు దాసోహమైన ఆమె తల్లిదండ్రులు బంగారు బొమ్మలాంటి పూర్ణమ్మను ఒక ముసలివానికి ముడిపెట్టారు. ఇంతలో వసంతం వచ్చింది.

"ఆమనిరాగా దుర్గ కొలనులో కలకలనవ్వెను తామరలు
ఆమని రాగా వనములో కిలకిల పలికెను కీరములు"
అని గురజాడ ప్రకృతిని స్వభావ రమ్యంగా చిత్రించాడు.

లోకానికి వసంతం వచ్చినా పూర్ణమ్మ జీవితంలో అంధకారం అలముకొన్నది. వసంతమాసపు ఆనందాన్ని అనుభవించబోతున్న పూర్ణమ్మ ముసలి మొగుణ్ణి చూసిన క్షణంలో నివ్వెర పోయింది. ఆమెనేత్రాలు అశ్రుపూరితాలయ్యాయి. దుఃఖం పెల్లుబికింది. తనతో పాటు ఆటలాడుకొంటున్న బాలికలంతా "నీ మొగుడు తాత" అంటుంటే దుర్గ దగ్గరకు వెళ్లి పూర్ణమ్మ విలపించింది.

అత్తవారింటికి తీసుకువెళ్లటానికి పూర్ణమ్మ ముసలి మొగుడు వచ్చినప్పుడు ఆమెవదినలు పూర్ణమ్మకు స్నానం చేయించి, ఆమె భర్త తెచ్చిన చీరెలు, సొమ్ములు అలంకరించారు. భర్తతో సుఖంగా జీవించుమని తల్లిదండ్రులు దీవించినప్పుడు పూర్ణమ్మ ఫక్కున నవ్వింది. చిన్నవాళ్లను కౌగలించుకొని అన్నలతో తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూడుమని చెప్పి దుర్గకు పూజించటం మరువవద్దని పలికింది. 'నలుగురు కూర్చొని నవ్వేవేళల నాపేరొకపరి తలవండి, అని విన్నవించింది. వాళ్లకు పుట్టబోయే బిడ్డలకు తన పేరు పెట్టుకోమన్నది. ఈ పలుకుల ద్వారా పూర్ణమ్మ మరణించబోతున్నదనే విషయాన్ని కవి సూచన ప్రాయంగా తెలియజేశాడు. దుఃఖం పొంగి పొర్లుతున్నా, కన్నీటిని తుడుచు కొంటూ కలకలా నవ్వింది. వదినెలు, తమ్ముళ్లు, తల్లి దుఃఖించారు. డబ్బులు వస్తున్నాయి కదా అనే ఆశతో ముసలి అల్లుణ్ణి గూర్చి తలచుకొంటూ తండ్రి ఒక్కడు మాత్రమే సంతోషించాడు. కన్నపిల్లల పట్ల నీచంగా ప్రవర్తించే ఇలాంటి తండ్రులు సమాజానికి చీడపురుగులు. ఇలాంటివారు ఇప్పటికీ అక్కడక్కడా కనిపిస్తూనే ఉన్నారు. ఇలాంటి స్వార్థపరులు నశిస్తేనే సమాజం బాగుపడుతుందనే విషయాన్ని గురజాడ భంగ్యంతరంగా తెలిపినట్లు ఈ కథ ద్వారాగ్రహించవచ్చు.

ప్రతిరోజూ దుర్గను పూజించే పూర్ణమ్మ ఆ రోజు కూడా దుర్గను పూజించటానికి వెళ్లింది. పశువులు ఇళ్లకు చేరాయి. పిట్టలు తమ గూళ్లకు చేరుకొన్నాయి. ఆకాశంలో చుక్కలు పొడిచాయి. కానీ దుర్గను పూజించటానికి వెళ్లిన పూర్ణమ్మ ఇంటికి తిరిగి రాలేదు. భర్తతో పాటు అత్తవారింటికి వెళ్లటానికి ఆమెకు ఇష్టం లేక ఆత్మత్యాగం చేసింది. ఆ విషయాన్ని గురజాడ మనోహరంగా

"కన్నుల కాంతులు కలవల చేరెను; మేలిమి జేరెను మేని పసల్
హంసల జేరెను నడకల బెడగులు; దుర్గను జేరెను పూర్ణమ్మ "

అని వర్ణించాడు. పూర్ణమ్మ దుర్గలో ఐక్యం చెందింది. అంతేకాని ఆమెనశించలేదు. పంచత్వం పొందింది. దుర్గ ఆత్మ మహాశక్తిలో లీనమైనదన్న భావాన్ని గురజాడ గంభీరంగా వ్యక్తంచేశాడు. పూర్ణమ్మ త్యాగం పాఠకుల హృదయాన్ని ద్రవింపజేస్తుందనటంలో సందేహం లేదు. ఒక విషాదాంత కావ్యంగా పూర్ణమ్మ గేయాన్ని గురజాడ రచించి కథా గేయరచనలో తన ప్రతిభను ప్రకటించాడు.

అతిబాల్య అతివృద్ధ వివాహం వల్ల ఒక బాలిక నిండు ప్రాణం బలి అయింది. దీనికి కారణం ఆనాటి సామాజిక వ్యవస్థ. స్వార్థపరులైన తల్లిదండ్రులు కొంత వరకు దీన్ని ప్రోత్సహించటం. ఇలాంటి దురాచారాలు సాగకూడదని గురజాడ కోరిక. ఇప్పటికీ కొన్ని తెగల్లో ఈ ఆచారం ఉండటం విచారకరం. అయితే నాగరకసమాజంలో ఈ దురాచారం పూర్తిగా తొలిగిపోవటం శుభ సూచకం. గురజాడ ఈ దురాచారం తొలగిపోవాలని కోరుకొన్నాడు. అది ఇప్పటికి నెరవేరింది. అయితే అది ఇప్పుడు మరోరూపంలో 'వరకట్నం' గా మారి సమాజాన్ని పట్టిపీడిస్తున్నది. ఈ దురాచారాన్ని రూపుమాపటానికి ప్రజలు చైతన్యవంతులు కావాలి. అలాంటి ప్రయత్నం సాగాలని ఆశిద్దాం.




# हिन्दी विभाग



# खतरनाक रोग

*सुमन प्रभात टोप्पो एन. इ. हेच. २६*

सुबह होते ही, प्रत्येक व्यक्ति चाय की चुस्की लेते हुए, जब वह अपनी नज़र समाचार पत्रों पर फेरता है, तब वह पहले ही पृष्ठ पर , काले-बड़े अक्षरो में निश्चित ही भ्रष्टाचार की खबरें पाता है। आखिर ये भ्रष्टाचार है क्या? अगर शरीर में विकृति आ जाये तो हम उसे अपगं कहते हैं; मानसिक असंतुलन आ जाय तो हम उसे पागल कहते हैं; पर जब किसी की आत्मा ही भ्रष्ट हो जाये तब हम उसे "आत्मारोगी" नहीं बल्कि भ्रष्टाचारी कहते हैं; क्योंकि उसका आचार भ्रष्ट हो चुका है। आज भ्रष्टाचार के अनेक रूप एवं रंग देखने को मिलते हैं जो लोगों के लिए एक आम बात सी हो गयी है। लेकिन यदि हम इसे गहराई से देखें तो यह वास्तव में समाज का सबसे बड़ा दुश्मन बन गया है। यह कोढ़ जैसे खतरनाक रोग है जो समाज को धीरे-धीरे और अन्दर-ही-अन्दर खोखला बना डालती है।

घर से बाहर निकलते ही हम पाते हैं - कहीं गगन-चुम्बी इमारतों में भोग और विलासिता है तो वहीं उससे सटी हुई झोपड़ी में गरीब व्यक्ति दाने-दाने के लिए मोहताज है। आखिर क्यों और कैसे? यह सब भ्रष्टाचार के ही परिणाम हैं। आज धन की चाह ने अच्छे-से-अच्छे पदाधिकारियों से लेकर निम्न स्तर तक के लोगों को अपने-अपने ढंग से घृणित कार्य करने के लिए विवश कर दिया है। सबको सिर्फ स्वयं की चिन्ता है। घूसखोरी, चोरी-डकैती, मार-काट, अन्याय, शोषण ये सब निजी स्वार्थ की ऊपज है। आज कार्यालय चोरों का अड्डा है, सेवालय नहीं । छोटे-से-छोटे काम के लिए किसी दफ़्तर में जाइये, यदि आप टेबल के नीचे से कुछ रकम देने को तैयार नहीं तो काम बिचाराधीन रख दिया जाता है। काम की पूर्ति की आशा में सुबह से शाम, दिन से सप्ताह, सप्ताह से महीने और महीनों से साल गुज़र जाते है किन्तू काम अधूरी की अधूरी ही रह जाता है।

यह आज की नहीं, दशकों पुरानी बीमारी है जो अब विकराल रूप धारण कर चुकी है। बीसवीं सदी के पहले दशक में सुप्रसिद्ध लेखक प्रेमचंद, 'नमक का दारोगा' नामक कहानी में इसका जिक्र करते हुए कहते हैं - मासिक आमदनी तो ईद का चॉद है जो महीने में एक बार दिखाई देती है। परन्तु ऊपरी आमदनी तो बहता हुआ स्रोत है जिससे सदैव प्यास बुझती है। इस बहते हुए स्रोत के लालच में पड़कर आज के राजनेता और उच्चाधिकारी घोटाला-पर-घोटाला

किये जा रहे हैं - शेयर-घोटला, यूरिया-घोटाला, वर्दी-घोटाला, बैंक-घोटाला, चारा-घोटाला, चीनी-घोटाला, बोफोर्स काण्ड़ और न जाने कितने घोटाले जिसकी कोई गिनती नहीं। परिणाम स्वरूप महंगाई आज आसमान छूने लगी है।

आज दौलत की बोली चलती है। पैसों से ईमान खरीदी जाती है। एक मंत्री का बेटा बलात्कार और हत्या के जुर्म में पकड़े जाने के बावजूद सजा से मुक्त किया जाता है। वहीं एक गरीब व्यक्ति ! अपनी छोटी सी गलती के कारण अपनी शेष जिन्दगी, सल्लाखों के पीछे गुजारता है। नेताओं का क्या कहना? जो अपने को कानून और देश के रक्षक बतलाते हैं, भेड़ की खाल पहने भेड़िये हैं। ये स्वार्थ के अँधे नेता जनता की आँखों में धूल झोंककर अपना जेब केवल भरना जानते हैं। ''पेट्रॉल से गाड़ी चलती है ओर नेताओं की इच्छा पर देश चलता है।'' किन्तु आज के नेता अपना कर्त्तव्य भूलकर, देश के शोषक बन बैठे हैं। गरीब व्यक्ति के खून और पसीने की रोटी भी ये लोग छीनकर खा जाते और उन्हीं के कंधों पर चढ़कर अपने को गरीबों का मसीहा कहलाते हैं।

अगर बुराई का यही सिलसिला चलता रहा तो वह दिन दूर नहीं जब हम अपने ही देश में गुलामी की ज़िन्दगी बसर करने के लिए मज़बूर होंगे। अब समय हमारा है। हम अपने समाज को, अपने देश को किस कदर देखना चाहते हैं, हमपर निर्भर करता है। ''जो बीत गयी सो बात गयी, भविष्य अनिश्चित है,बस वर्तमान हमारे पास है। अगर हम इसे संभालें तो दुनिया हसीन है।'' हॉ यारो! २१वीं सदी में सुख-सम्पन्न समाज बनाना है तो हर इन्सान के अन्दर आध्यात्मिकता एवं मानवता को जगाना होगा। हर इन्सान को अपने ही अन्दर क्रान्ति लानी होगी। यदि कोई अन्यायी है तो न्यायी बने, घूसखोर है तो घूसखोरी छोड़कर निष्ठापूर्वक अपना कार्य सम्पन्न करे। यही धरती माता की चाह है।

''आशाओं के दीप जलें हैं,
सुन्दर देश हमारा है।
सुन्दरमय देखेंगे इसको,
यही हमारा सपना है।''

# शिक्षा

*समीर डुँगडुँग एन. ई. हेच. २३*

*"जन-जन का यह नारा है शिक्षा का अधिकार हमारा है।"*
*"आधी रोटी खायेंगे फिर भी स्कूल जायेंगे।"...*

दोस्तो, ये नारे विज्ञापन, रेड़ियो और दूरदर्शन पर आये दिन दिखाई और सुनाई देते रहते हैं। आखिर क्यों? क्योंकि आज के बदलते युग में शिक्षा हमारे जीवन का अति आवश्यक अंग बन गया है। आज सभी कोई इसके महत्व को समझने लगे हैं।

फिर भी यदि हम अपने आस-पड़ोस में देखें तो अशिक्षितों की एक बड़ी मंडली मिलेगी। वे अधिकतर समय बेकारी में पड़े मिलते हैं। घर में खाने को भोजन नहीं। अरे, उन्हें भोजन कौन देगा? क्या वे भिखारी हैं? नहीं ! यह इसलिए कि उनके माता-पिता उनकी शिक्षा के प्रति कोई जिज्ञासा नहीं दिखाते। उन्होंने समय रहते पढ़ा नहीं। हो सकता है गरीब होने के कारण। फलतः उन्होंने शिक्षा का महत्वा समझा नहीं । अशिक्षित होने के कारण कोई अलग व्यवसाय भी नहीं चला पाते। शिक्षित लोगों को कोई न कोई नौकरी मिल जाती है या कुछ-न-कुछ व्यसाय वे पा ही लेते हैं।

समाज में इसी अशिक्षा के कारण शिष्टाचार का अभाव बढ़ता जा रहा है; गरीबी बढ़ती जा रही है; चोरों गुड़ों की संख्या भी बढ़ रही है। क्या एक व्यक्ति मेहनत करके अपनी कमाई की रोटी नहीं तोड़ सकता? उसको क्या अधिकार है कि दूसरे की कमाई लूट कर खाये? वह मेहनत की कमाई जरूर खा सकता है पर उसे मौका नहीं मिलता। अपने आस-पड़ोस में ही देखें कितने सारे बच्चे हैं जो पढ़ - लिख नहीं सकते। उनके माता-पिता यहाँ-वहाँ काम करते हैं। उनको इतना कम मजदूरी मिलती है कि वे अपने बच्चों की पढ़ाई के बारे में सोच ही नहीं सकते। बच्चे भी जैसे-जैसे बड़े होते हैं अपने माँ-बाप का काम धंधा शुरू कर देते हैं । वे पढ़ाई-लिखाई के बारे बहुत कम सोचते हैं । यों तो कि सरकार ने निःशुल्क शिक्षा देने का प्रबंध किया है, कम-से-कम छः क्लास तक।

वह भी सब बच्चों को प्राप्त नहीं है। दोस्तो, हम अच्छे कॉलेज में पढ़-लिख रहे हैं क्योंकि हमारे माता-पिता पढ़े-लिखे हैं या अनपढ़ होने पर भी इसके महत्व को समझते हैं। निश्चय है हमारे बच्चे भी पढ़ेगें-लिखेंगे। किंतु उनका क्या होगा? जो हमारे इर्द-गिर्द हैं, जिनके

मॉ-बाप अनपढ़ हैं, जो इसके महत्व को नहीं समझते हैं! क्या हम उनके लिए थोड़ा सा समय नहीं दे सकते ? यदि हॉं तो दोस्तो,आईये हम कदम उठाएँ उन अनपढ़ सुन्दर बच्चे-बच्चियों के लिए जिनका भविष्य अंधकारमय है। कुछ समय उनके लिये जरूर निकालें और ज्ञान रूपी खजाना को बांटे, क्यों न आधा घंटा ही हो। उन्हें पढ़ाऐं-लिखायें। हो सके तो उनके माता-पिता को भी शिक्षा के महत्व को समझाऐं ताकि वे लोग भी हम लोगों की तरह कुछ पढ़-लिख सकें। इस प्रकार देश में प्रत्येक व्यक्ति शिक्षित हो सकेगा। तभी हमारे देश की उन्नति हो सकेगी।

# कैसे कहूँ मेरा भारत महान

*अनिल कुमार मिंज एन. ओ. ०८*

खाने को रोटी नहीं, पीने को पानी नहीं,
पहनने को कपड़ा नहीं, रहने को घर नहीं,
कैसे कहूँ मेरा भारत महान!
डॉ. आम्बेदकर हुए धर्मनिरपेक्ष लिखने वाले,
गॉंधी, जे. पी. के देश में,
कोई नहीं है इसकी लाज रखने वाले,
सब हैं लाज-शर्म को गंगा में धोने वाले,
नेता, पुलिस-अफसर सब निकले,
जनता का चीरहरण करने वाले;
कैसे कहूँ मेरा भारत महान!
गुण्डों का है यहॉं बोल बाला,
नेता हुए हैं यहॉं मनचला,
बसते केवल यहॉं चोर-मक्कार,
सवार होते यहॉं गद्दी पर गद्दार,
सब करते यहॉं सर झुकाकर नमस्कार,
गज़ब होती यहॉं की सरकार;
राम, अल्लाह, वाहे गुरू, ईसा हुए असमान
इस जहॉं में हुआ भगवान का अपमान;
कैसे कहूँ मेरा भारत महान!
खाने को रोटी नहीं, पीने को पानी नहीं,
कैसे कहूँ मेरा भारत महान!
भगत, सुभाष, गॉंधी का व्यर्थ गया बलिदान,
अब गूंजते हर लफ़ज पर बेईमान का गुणगान,

वर्षों पूर्व गोरों ने किये हमको परेशान,
अब अपनों ने ही किये हमको परेशान,
भगत, सुभाष, गॉंधी का व्यर्थ गया बलिदान,
अब गूंजते हर लफ़ज पर बेईमान का गुणगान,
राम, अल्लाह, वाहे गुरू, ईसा हुए असमान
इस जहॉं में हुआ भगवान का अपमान;
कैसे कहूँ मेरा भारत महान!

खाने को रोटी नहीं, पीने को पानी नहीं,
पहनने को कपड़ा नहीं, रहने को घर नहीं,
कैसे कहूँ मेरा भारत महान!

# रागींग

*तरूण वसंत लाल शाह*

*आर.एम.सी २३*

जब-जब होता है कालेज का नया वर्ष शुरू
तब तब होता है आतमहत्याओ का सिलसिला शुरू।।
आते हैं सब कालेज दिल में अरमानें लेकर कई।
मगर रागींग से हो जाता है यारो सत्यानाश क्या कहना।
कुछ सोचते हैं कर लूँ अपना जीवन खतम।
और कुछ कर लेते हैं अपना जीवन हनन।।
रागींग एक ऐसा भयंकर है, डरते हैं सभी।
जो निडर होकर करते हैं सामना इसका।
वही कहलाता है इस युग का सच्चा युवक।।
कालेज की संस्थाओ को लेना चाहिए,
इसके प्रति कोई ठोस कदम।
वरना न होगा आत्म हत्याओं का

यह सिलसिला खतम।।

# तीन बातें

*रघुराम चिन्ता*

*एन. पी. ११*

तीनों को प्रणाम करो - माता, पिता, गुरू।
तीनों के लिए लड़ो - आजादी, ईमानदारी, इन्साफ।
तीनों से दूर रहो - सुस्ती, बक्वास, खुशामद।
तीन चीजें एक ही बार मिलते हैं मौका, जवानी, सुंदरता।
तीन बातें मत भूलो - उपकार, उद्देश्य, उदारता।

# हम मोहब्बत करते हैं

*सी. हेच. वी. डी. हनुमान*
*एन. पी. १३*

हम मोहब्बत करते हैं
तेरी झुकी निगाहों से
तेरी गरम हुई आहों से
तेरी प्यारी अदाओं से
तेरी मीठी बातों से
लाल-लाल ओठों से
मधुमय हँसी से
हम मोहब्बत करते हैं।
चॉद को देखता हूँ
तेरी याद आती है
सपनों में खोता हूँ
फिर तुझे पाता हूँ

तुझे देखता हूँ बार-बार
भगवान को पाता हूँ हर बार
मैं तुझसे मोहब्बत करता हूँ।

# बाल मजदूर

*अजारूद्दीन भोक*
*टी.एम.सी २३*

अनाथ हैं वे बच्चे जिन पर
मॉ-बाप का साया नहीं है
पेट भरने के लिए
बनते हैं मजदूर-कुली
सरकार ने लगाई रोक इस पर
फिर भी चलता है बे रोक-टोक
बच्चे भगवान हैं, कहते हैं
होता है यहॉ भगवान का अपमान है

## रागींग

*असुंल.एम. जैन*
*आर.एम. सी ६६*

कालेज की अपनी रीति है
सीनियर जूनियर से करें रागींग
कालेज के दिन वहीं से शुरू होते हैं सबकेलिए
कालेज के दिन वहीं से खत्म होते हैं कुछ लोगों के लिए
उसी दिन से कुछ विद्यार्थी हीरो बनते हैं
उसी दिन से कुछ विद्यार्थी जीरो बनते हैं।
सरकार ने लगाई पाबंदी इस पर
फिर भी जारी है यहॉ- यहॉ
यारों याद रखो, यह रिस्ता है
दोस्त-दोस्त बनें, दुश्मन नहीं कभी

# दुनियाँ

*अनिल कुमार मिंज*

*एन. ओ. ०८*

बड़ी खूबसूरत है दुनियाँ अपने आप में। उजले दिन हैं, चाँदनी रात हैं, ठण्डी हवा है, चमकता चाँद है, खिले हुए फूल हैं, बहती हुई नदी है थिरकते झरने हैं, गुणगुनाती हवा है। सचमुच दुनियाँ अपने आप में बड़ी खूबसूरत है। दुनियाँ वह खूबसूरत और हसीन चेहरा है जो बड़ी अजीब है, बड़ा मनमोहक है, जीवनदायक है। इस खूबसूरत दुनियाँ में लोग चार दिन के लिए आते हैं और चले जाते हैं।

वैसे दुनियाँ के बारे में सबके अपने-अपने ख्याल हैं। सब अपने-अपने नज़रिये से देखते हैं इस दुनियाँ को। दुनियाँ जादू का खिलौना है, मिल जाये तो मिट्टी है, खो जाये तो सोना है। आसमान वाले भी न जाने क्यों इस दुनियाँ से घबरा जाते हैं। क्यों इस दुनियाँ से मुँह मोड़ लेते हैं। चार दिन की इस जिन्दगानी मे गम का बादल छा जाता है। यह खिलती जिन्दगी जो बंसत ऋतु के समान होना चाहिए अनायास ही पतझड़ की ऋतु में बदल जाता है।

कभी-कभी नकामियों के भँवर में फँसा दिल दुनियाँ की सितम सह नहीं पाता। हर तरफ से हाथ आती है बेचारगी। इस दुनियाँ में कौन किसका होता है न खुद को पता होता है और न औरों को ही। कोई भूखा तड़प-तड़प कर पेट को मलता रह जाता है तो कोई शान से मौज उड़ाता है। किसी का कुत्ता दूध-मलाई खाये खाट पर शान से सोता है तो किसी का बच्चा भूखे-प्यासे सोता है। किसान फसल उगाये पर वही खा न पाये, यह किस मतलब की दुनियाँ है। यह दुनियाँ उसके लिए है जिसके पास दौलत है, जिसके पास शक्ति है, जिसके हाथों में कानून है। रोटी मंहगी है गरीबों का खून सस्ता है। कोई महल में रास रचा रहा है तो कोई झोपड़ी में पेट जला रहा है। वाह रे दुनियाँ ! तू किसी के लिए स्वर्ग है तो किसी के लिए नरक।

कभी-कभी तो ऐसा लगता है, यह दुनियाँ ही बनाई क्यों बनानेवाले ने। इस दुनिंयाँ कहीं 'शांति के लिए युद्ध छिड़ जाती है तो कहीं 'शांति के लिए संवाद होती है । सब नाते-रिस्ते वक्त की रफ़्तार से छिटकते नज़र आते हैं। इस दुनियाँ में कभी तो सब कुछ लगता है अपना सा और कभी सब हो जाते हैं बेगाना।

# परोपकार

परोपकार परम धर्म है। हर मजहब के ग्रन्थों में इसका पूर्ण रूप से महत्व दिया गया है। परोपकार एक ऐसा गुण है जो मनुष्य को केवल महान् ही नहीं बल्कि भगवान भी बना देता है।

परोपकार का अर्थ दूसरों की निःस्वार्थ सेवा करना है। पुराणों में लिखा गया है कि दूसरों को पीड़ा देना जितना बड़ा पाप है उतना ही पुण्य है दूसरों की सेवा करना। परोपकार का अर्थ केवल धन देकर पिण्ड छुड़ाना नहीं मगर दो पलों की शाँति देना भी है।

परोपकार एक ऐसा गुण है जो मनुष्य को समाज में जुड़े रहने और आपसी सहयोग तथा प्रेम बनाये रखने में मदद करता है।

परोपकार न किसी जाति से संबध रखता है और न ही किसी विशिष्ट वर्ग से। वह केवल भाईचारा का रिश्ता रखता है। सच्चा परोपकारी न फल देखता है और न कष्ट। परोपकार के बारे में जितना भी कहा जाये वह भगवान के गुण के समान है जो कभी खत्म नहीं होते।

सच्चा परोपकारी वह है जो दूसरे के सुख और दुख में बराबर साथ देता है। कई दुष्ट लोग परोपकारी व्यक्ति का नाजायज फायदा उठाते हैं। जब तक परोपकारी व्यक्ति के पास पैसा रहता है तब तक वे उस मक्खी के समान होते हैं जो गुड़ को पाकर उसमें चिपके रहते हैं या उसके चारों ओर मंडराते रहते हैं। परंतु सच्चा इन्सान ऐसा नहीं करता। ऐसे व्यक्ति समाज में देखने को कम ही मिलते हैं। कई स्वार्थी नेतागण अपने स्वार्थ से लोगों का दिल जीतने और नाम कमाने के लिए दिखावे का काम करते हैं और कहते हैं कि मैंने जनता के लिए ऐसा किया वैसा किया?

कहा गया है कि जो मनुष्य दूसरों की मदद नहीं करना चाहता और सदा उसकी हानि के बारे में सोचता, वह मनुष्य कहलाने लायक नहीं है। जो व्यक्ति परोपकारी होता है वह सदा प्रसन्नचित रहता है। परोपकार का यह मतलब नहीं की सबकी मद्‌द करो या किसी के सामने खुद को नीचा दिखाओ। इस मामले में हमें विद्यासागर जी की वह कहानी याद आनी चाहिए जिसमें सागर जी एक लड़के का सामान उठाते हैं और उसे अपना कर्त्तव्य का याद दिलाते हैं।

वृक्ष, दूसरों के लिए फूल और फल उत्पन्न करते हैं। यदि वृक्ष फूल और फल स्वंय खाना शुरू कर दे तो क्या होगा?.. गाय दूसरों के लिए दूध देती है। यदि गाय खुद दूध पीना शुरू कर दे तो क्या होगा?.. नदी, दूसरों के लिए बहती है यदि नदी का बहना रूक जाये तो क्या होगा?. हम सभी प्राणियों में सर्वश्रेष्ठ हैं, हमें भगवान का प्रतिरूप मिला है, यदि हम स्वंय के लिए जीते हैं तो हमारी जिन्दगी की कीमत ही क्या है? हम उस मरे हुए मछली के समान हैं जो पानी की धारा में बहती है। हमें उस जीवित मछली के समान होना चाहिए जो पानी का सामना करने का प्रयत्न करती है। दूसरों की भलाई करने में हमें जरूर उस जीवित मछली के समान अवश्य कष्ट उठाना चाहिए।

लोग कहते हैं कि परोपकार करने के लिए रूपये चाहिए। लेकिन यह बात वास्तव में सत्य नहीं है। परोपकार करने के लिए मानवता की नजर होनी चाहिए। मनुष्य को कर्त्तव्यनिष्ट और उसमें इच्छा शक्ति होनी चाहिए।

परोपकार करने से नाम, कीर्ति, यश अपने आप ही बढ़ जाते हैं। लेकिन हमें सिर्फ इसी भावना से किसी का उपकार नहीं करना चाहिए। जैसे पिछले वर्ष जब गुजरात में भूकंप हुआ था तब कई लोगों ने दान दिये थे। उनमें से कुछ लोगों ने अपनी उदारता का ढोंग बजाने के लिए अपना नाम घोषित करवाया। ऐसे लोग सच्चे परोपकारी नहीं हैं।

जब हम परोपकार करते हैं तब हमें शांति मिलती है, ऐसी शांति किसी को लूटकर या खरीदकर नहीं पा सकते हैं। दूसरों के सुख में अपना सुख देखना महानता होती है ऐसी महानता अमर होती है। ऐसे परोपकार से व्यक्ति की आत्मा का विस्तार होता है और वह दूसरों की सहानुभूति का पात्र बन जाता है। समाज के दीन-हीन लोगों को भी जीने की आशा मिलती है।

परोपकार सदाचारी मानव का एक ऐसा लक्षण है जिसका सीधा अर्थ शब्दों में समझा या समझाया नहीं जा सकता। एक परोपकारी व्यक्ति की गिनती भगवानों में की जा सकती है। यदि कोई व्यक्ति हमारा उपकार करता है तो हमें उसका उपकार करना ही चाहिए। उपकार करने वाले को ही नहीं बल्कि अपकार करने वाले को भी उपकार करने में ही हमारा बड़प्पन है।

जो व्यक्ति परोपकारी है वह सदैव प्रसन्नचित रहता है। दूसरों की भलाई करना परोपकारी व्यक्ति का कर्त्तव्य है। मदर तेरेसा, महात्मा गाँधी, नेलसन मंड़ेला आदि लोगों ने समाज

की निःस्वार्थ सेवा की हैं। बॉर्डर से हमारे वीर अपने प्राणों की आहुति देकर हमारा उपकार कर रहे हैं।

एक दिन एक सुन्दर लड़की, लगभग अट्ठारह-बीस साल की, दोपहर के वक्त में परीक्षा लिखने जा रही थी। वह बहुत व्याकुल थी। वह जल्द-बाजी में रोड के एक छोर से दूसरे छोर की ओर जा रही थी कि एक मोटर पीछे से उसे धक्का देकर आगे निकल गयी। इससे उस मासूम लड़की के हाथ-पैर में काफी गहरे चोट आये। वह बेहोश हो गयी। कुछ समय के उपरांत, बहुत प्रयत्न के बाद वह अपना फोन नंबर अपनी हथेली पर लिखने में समर्थ हुई और सबको दिखाने का प्रयास करने लगी। लेकिन कोई भी इन्सान उसकी मद्‌द करने के लिए आगे नहीं आया। कुछ लोग उस लड़की की सेवा करने के लिए घबरा रहे थे; बहुत से लोग तो उसे ऐसे ताक रहे थे जैसे कि वह कोई जादू दिखा रही है। इसी रोड़ में एक बूढ़ा कार से आ रहा था। इस दृर्घटना को देखकर उसने कार रोक दी, अपने कार में लोगों की मद्‌द से उसे बैठाया और अस्पताल ले आया। उसने उस लड़की को एक नयी जिन्दगी दी।

मुझे एक सच्ची घटना याद आ रही है। परीक्षा के दिन थे, उस दिन मैं सुबह देर से उठा। कहीं देर न हो जाए, ऐसा सोचकर मैं उत्तेजना में घर से निकला ही था कि यह पता चला कि मेरा पड़ोसी जो दूसरे कॉलेज का है पोलियो से ग्रस्त है। तुरंत मैंने उसे अपने भाई के साथ निकट के एक अस्पताल में ले आया और उसकी इलाज करवायी। इस कारण मैं परीक्षा के लिए आधा घंटा देर से पहुँचा। मुझे परीक्षा लिखने में कठिनाई हुई पर मैं खुश था क्योंकि मैं किसी के काम आ सका।

वास्तव में परोपकार का गुण ही मानव को सच्चा मानव बनाता है। इस गुण के अभाव में मनुष्य का चरित्र अधूरा रहता है।



Teaching Staff


48th COLLE
ITS IMPACT